26 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 119 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



### విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుల్లెంల రవీందర్ గౌడ్

**సిద్దిపేట జిల్లా వెలుతురు సెప్టెంబర్ 25:** హుస్నాబాద్ లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి లో రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు పుస్తకాలు ,

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి



## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

**సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత**

**సిఎస్ రామకృష్ణారావు వెల్లడి**



**హైదరాబాద్,సెప్టెంబర్25( వెలుతురు):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు మంత్రి కొండా సురేఖ అభినందనలు

"బతుకమ్మ కుంట పునరుద్దరణ శభాష్ అంటూ సురేఖ కితాబు"

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ
- ఎండోమెంటు భూముల పరిరక్షణకు హైడ్రా సాయం కావాలన్న మంత్రి
- సీఎం అనుమతితో చర్యలు తీసుకునేందుకు యత్నిస్తామన్న రంగనాథ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్దరణకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు



## బాధితులకు బాసటగా ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్

## ఫిర్యాదు చేసిన 24 గంటల్లోపే చర్యలు

- పంచాయితీ కార్యదర్శి సస్పెన్షన్, మరొకరిపై విచారణ
- ఇందిరమ్మ కమిటీ సభ్యునిపై క్రిమినల్ కేసు నమోదు
- పేదోడి నుంచి పైసా వసూల్ చేసినా సహించేది లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సంబంధిత అధికారులపై చర్యలు చేపడుతున్నారు. డబ్బుల కోసం పేదలను వేధిస్తే ఫిర్యాదు చేసిన 24 గంటల్లో విచారణ జరిపి క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని అధికారులు, ఇందిరమ్మ కమిటీలను హెచ్చరించారు. ఇప్పటికే పలువురు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శులపై వేటు పడింది. తాజాగా కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఫిర్యాదులను గమనిస్తే..

**నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో ఎటువంటి అవినీతి, అక్రమాలకు చోటు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న గట్టి చర్యలు ప్రజలను చైతన్యపరు స్తున్నాయి. అందుకే ఏ చిన్న సమస్య వచ్చినా లబ్దిదారులు ఏమాత్రం సంకోచించకుండా ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్ ను ఆశ్రయిస్తున్నారు. ఈ కాల్ సెంటర్ బాధితులకు బాసటగా నిలుస్తోంది. కాల్ సెంటర్ నెంబర్ 1800 599 5991కు ఫిర్యాదు వచ్చిన గంటల్లోనే సదరు ఫిర్యాదులు, సమస్యలపై అధికారులే నేరుగా రంగంలోకి దిగి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిరోజు తన కార్యాలయానికి తెప్పించుకొని పరిశీలిస్తున్నారు.**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25 :** ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల మంజూరులో లంచాలు అడుగుతున్న అధికారులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లోనే బాధితులకు న్యాయం చేసి మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కాల్‌సెంటర్ లో నమోదయ్యే ఫిర్యాదులపై విచారణ జరుగుతోంది.

## అంతర్జాతీయ స్థాయిలో ఆడబిడ్డల పండుగ

**బతుకమ్మ వేడుకల నిర్వహణపై మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క సమీక్ష**



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 25:** ఈ నెల (సెప్టెంబర్) 29న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని మంత్రులు

## సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ..

**దేశ విదేశాలకు నాణ్యమైన విత్తనాలు తెలంగాణ నుంచే...**

**సీడ్మెన్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:** తెలంగాణ రాష్ట్రం "సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా"గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, భవిష్యత్తులో "గ్లోబల్ సీడ్ క్యాపిటల్"గా నిలుస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం జరిగిన సీడ్మెన్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా సీడ్మెన్ అసోసియేషన్ రైతులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమలు, ప్రభుత్వాల మధ్య బలమైన



## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

**రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు**

**హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక**

**ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన**

**హైదరాబాద్,సెప్టెంబర్25( వెలుతురు):** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

**రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం**

**రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం**

**రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ**

**మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి**

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్25( వెలుతురు):** దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని

## అంగన్‌వాడీలపై ప్రభుత్వం దాష్టీకం

**ఇదేనా మహిళలను కోటీశ్వరులను చేయడం**

**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**



## పండుగ పూట పస్తులుంచుతున్నారు

- రేషన్ కమిషన్ ఇవ్వడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట వాపోయిన రేషన్ డీలర్ సంఘం నేతలు
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించకపోయినా అడ్వాన్సుగా కేంద్ర ప్రభుత్వం రూ. 11.70 కోట్లు చెల్లించిందన్న కేంద్ర మంత్రి
- రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరిన బండి సంజయ్
- రేషన్ డీలర్ల సమస్య పరిష్కారానికి క్రుషి చేస్తానన్న కేంద్ర మంత్రి



## మెగా డిఎస్సీని సాధించి చూపాం

**ఇక ఏటా డిఎస్సీ నిర్వహిస్తాం**

**అభ్యర్థులకు నియామక పత్రాలు అందించిన బాబు**

**అమరావతి,సెప్టెంబర్25(వెలుతురు):** మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు- చేసిన వేదికపై 15,941 మంది

## తెలంగాణలో మా ప్రభుత్వం, నేను విద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం...

**మా రాష్ట్రంలో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించాం.**

**తెలంగాణలోనూ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తాం....**

**ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు సంతోషం..**

**కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న స్టాలిన్, ఉదయనిధిలను అభినందిస్తున్నా...**

**ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకపరమైన బలమైన సంబంధం ఉంది**



## సెక్రెటరియేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ దూకుడు ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఘనత



## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి

**తిరుమల,సెప్టెంబర్25( వెలుతురు):**

ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ గురువారం మధ్యాహ్నం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయం వద్దకు చేరుకున్న ఉపరాష్ట్రపతికి అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆయన ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, జేఈవో వీరబ్రహ్మం అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు దివాకర్ రెడ్డి, రామ్మూర్తి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుచానూరు ఆలయ డిప్యూటీ- ఈవో హరీంద్రనాధ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపి-కై-న 563 మంది అభ్యర్థులకు అపాయిం-టె-÷-మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు- సి.ఎస్ తెలిపారు. ఎంపి-కై-న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు- పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు- చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ -టె-లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ-కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుల్లెంల రవీందర్ గౌడ్

కాలిక్లెటర్స్ , ఇతర కిట్స్ పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ గౌడ్, జోనల్ ప్రెసిడెంట్ మార్గం రవీందర్ , ఏంవీఐ లు అపర్ణ , కోల రవీందర్ ,సైదా ,ప్రత్యూష, అమృత అసోసియేషన్ కి అభినందనలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్,ఆర్డీవో , శాతవాహన యూనివర్సిటీ అధ్యాపకులు, ఇతర అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో నూతనంగా ఏర్పాటైన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాం.. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఉండడానికి హాస్టల్స్ సౌకర్యాలు ఏర్పాటు చేశాం మౌలిక సదుపాయాల బాధ్యత మాది.. మంచిగా చదివే బాధ్యత మీది కొత్తగా ఏర్పడిన ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి స్పెషల్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని కోరాం. అందుకు అనుగుణంగా హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ కోసం ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్స్ కి అవకాశం ఇచ్చింది.. ఎవరైనా ఇంజనీరింగ్ చదవాలనుకునే వారికి ఈ స్పాట్ అడ్మిషన్స్ అవకాశాన్ని వినియోగించుకోవాలి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలి.. ప్రపంచంలో రోజురోజుకు పోటీ తత్వం పెరుగుతుంది.. అందుకు అనుగుణంగా మీరు మరింత ఉత్సాహంగా చదవాలి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీకి రాష్ట్రంలోని మంచి గుర్తింపు తీసుకురావాలి

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు మంత్రి కొండా సురేఖ అభినందనలు

చేయగా... సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్, మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందుకోసం ప్రభుత్వ పరంగా... శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్... మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని... కానీ, సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

## అంతర్జాతీయ స్థాయిలో ఆడబిడ్డల పండుగ

జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క అధికారులను ఆదేశించారు. డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు మాట్లాడుతూ... ఈ నెల 27న ట్యాంక్ బండ్ పై బతుకమ్మ కార్నివాల్, 28న బైక్, సైకిల్ ర్యాలీలు, 29న సరూర్ నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో బతుకమ్మ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, 30న ట్యాంక్ బండ్ పై సద్దుల బతుకమ్మ కార్యక్రమాలు ఉంటాయని, దీనికి అనుగుణంగా ప్రతిష్ఠాత్మకంగా సన్నాహాలు జరగాలన్నారు. ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు చేపట్టాలి. ట్యాంక్ బండ్ తో పాటు పీవీ మార్గ్, సచివాలయం, సరూర్ నగర్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నింటినీ విద్యుత్ దీపాలతో అలంకరించాలి. బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి. మహిళలకు సౌకర్యాలు కల్పించాలని దిశానిర్ధేశం చేశారు. పండగ ప్రాశస్త్యానికి అద్దం పట్టేలా హైదరాబాద్ లో చారిత్రక ప్రదేశాలతో పాటు ప్రధాన జంక్షన్లను అందమైన ఆకృతులతో, విద్యుత్ దీపాలతో అలంకరించాలి, వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యాటక, సాంస్కృతిక, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పోలీస్, ట్రాన్స్‌కో, ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సరూర్ నగరం స్టేడియంలో ఈ నెల 29న 10 వేల మంది బతుకమ్మ వేడుకలు, 63 అడుగుల ఎత్తైన బతుకమ్మను ఏర్పాటు చేసి గిన్నిస్ బుక్ రికార్డుల్లో చేర్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలను తరలించే బాధ్యతను సెర్ఫ్ అధికారులు తీసుకోవాలని, దీనికి తోడు మిగిలిన వారిని తీసుకువచ్చేందుకు హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. జానపద, గిరిజన కళాకారుల మధ్య వేలాదిమంది మహిళలు బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి ట్యాంక్‌బండ్?లో నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు, హైదరాబాద్ నగర వాసులు పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని విజయంతం చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సెక్రెటరియేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ దూకుడు ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఘనత

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**

తెలంగాణ సచివాలయం ఉద్యోగ సంఘాల ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ లో కొలువుదీరిన అసోసియేన్ దూసుకెళ్తుంది. పాత ప్రభుత్వం కంటే ప్రస్తుత యూనియన్ అనేక రకాలుగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటుంది. మొట్ట మొదటి సారి ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికై తెలంగాణ సచివాలయ చరిత్రలో అధ్యక్ష ఎన్నికలు అత్యంత పారదర్శకంగా జరిగాయన్న పేరుంది. అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కృషితో భారీ మెజారిటీ తో గెలిచారు. అప్పటి అప్రజాస్వామిక పోకడలకు పాతరేసి నియంత పోకడల మీద పోరాటం చేసి పదేళ్ల పాత యూనియన్ కు స్వస్తి పలికారు.సచివాలయం లో ఎన్నికల ద్వారానే యూనియన్ ఏర్పడాలని పోరాటం చేసారు శ్రీనివాస్ రెడ్డి. జనవరి లో ఎన్నికలు జరిగి కొత్త సంఘం ఏర్పడ్డాక కొత్త రకమైన వాతావరణం , ప్రజా స్వామిక స్వేచ్ఛ నేరుగా అభిప్రాయాలు చెప్పే విధంగా ఉంది. గత పదిహేను ఏళ్ళుగా ఎలాంటి ట్రాన్ఫర్ లు లేవు. కొద్దిమందికి మాత్రమే కీలక శాఖల్లో పదవులు ఉన్నాయి. అందులో కొందరు చక్రం తిప్పారు. దానిని సమూలంగా ప్రక్షాళన చేసిన ఘనత శ్రీనివాస్ రెడ్డిదే. అందులో ముఖ్య మంత్రిని ఒప్పించి అన్ని క్యాడర్ ఉద్యోగాలు నాలుగు ఏళ్ళు పూర్తీ అయిన వారిని అందరిని ట్రాన్ఫర్ చేసారు. అందులోను భారీ ప్రక్షాళన చేసారు. సుమారు 19 ఈవెంట్స్ లో అఖిల భారత స్థాయిలో సర్వీస్ స్పోర్ట్స్ లో తెలంగాణ ఉద్యోగులు పాల్గొనేలా చేసారు. తద్వారా తెలంగాణ రాష్ట్ర పేరును మరింత జాతీయ స్థాయిలో మరింత పెంచారు. తెలంగాణ సచివాలయంలో పది ఏళ్ల తర్వాత అందరు ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొనెల ప్రోత్సహించి పెద్ద



ఎత్తున తెలంగాణ స్పోర్ట్ మీట్ జరిపించి 17 రకాల క్రీడలు , ఎల్బీ స్టేడియం లో నిర్వహించారు. తెలంగాణ సచివాలయంలో ప్రజాస్వామ్యం గ్రాస్ లెవల్ లో ఉండాలని సచివాలయం మహిళా సంఘానికి, క్లాస్ 4 సంఘానికి , క్రెడిట్ సొసైటికి ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. ఎప్పుడూలేనివిధంగా సకాలంలో డిపిసి లు జరిపించి అన్ని క్యాడర్లలో అడిషనల్ సెక్రెటరీ నుండి ఎస్ ఓ స్థాయి వరకు 78 మందికి ప్రమోషన్లు ఇప్పించారు. సచివలయం ఉద్యోగుల పెండింగ్ బిల్స్ చాల వరకు ఇప్పించారు. తద్వారా చాలామందికి ఊరట కలిగింది. క్రియేషన్ ఆఫ్ న్యూ పోస్టింగ్స్ ఇన్ సెక్రెటరియేట్ కు గాను ముగ్గురిలో ఒక ఇంటర్నల్ కమిటీ వేసి ఒక చాల రకాల వడపోతలు జరిపి సచివాలయంలో నూతనంగా 375 వరకు పోస్టుల కోసం ప్రపోసల్ పెట్టిన ఘనత శ్రీనివాస్ రెడ్డి అసోసియేషన్ ది. ఆ తరువాత ఇది ప్రభుత్వానికి పంపిన ఘనత కూడా వీళ్లదే. అదే విధంగా సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు విధానాన్ని తీసుకొచ్చారు. సచివాలయంలో ఐదు రోజుల పని దినాన్ని కూడా తీసుకొచ్చిన ఘనత కూడా కొత్త అసోసియేషన్ కె దక్కుతుంది. చైల్డ్ కేర్ లివ్ ను కేంద్ర ప్రభుత్వం పరిధిని ఇప్పుడున్న 90 రోజుల నుండి 730 రోజులకు పెంచాలని ప్రతిపాదన చేసిన ఘనత కూడా కొత్త అసోసియేషన్ కె చెల్లుతుంది. డీఏ , పిఆర్ సిలను సకాలంలో మంజూరు చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కోరారు. సచివాలయంలో సోలార్ ప్యానల్ లో కార్ పార్కింగ్ ఉండేలా చూడాలని ప్రభుత్వానికి విన్నవించారు. సర్క్యులేటింగ్ ఆఫీసర్స్ కోసం సరైన సిటింగ్ ఏర్పాటు చేయాలనీ కోరుతూ , ఉద్యోగులు అందరు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాడానికి డేడికేటెట్ హాల్ తో పాటు అన్ని వసతులు ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరింది. ఇక ఉద్యోగులకు కొత్త డిజిటల్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రపోసల్ పెట్టారు. ఇవ్వని వివిధ దశలలో ఉన్నాయి. అయితే వీటన్నిటి అనతికాలంలోనే పూర్తీ చేసేలా శ్రీనివాస్ రెడ్డి టీం ముందుకు వెళ్తుంది.

## బాధితులకు బాసటగా ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్

వారికి కాల్ సెంటర్‌పై ఎంత నమ్మకం ఏర్పడిందో అర్థమవుతుంది. అంతేగాక ఓ లబ్దిదారు ఏకంగా పోలీసు స్టేషన్‌లోనే ఇందిరమ్మ కమిటీ సభ్యునిపై ఫిర్యాదు చేయడం కూడా వారిలో పెరిగిన ఆత్మస్థైర్యానికి నిదర్శనంగా నిలిచింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి...

**పంచాయితీ కార్యదర్శిపై ఫిర్యాదు**

సంగారెడ్డి జిల్లా నిజాంపేట, ఏదులతండాకు చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు అంగోత్ తులసీభాయి నేరుగా హౌసింగ్ కార్పొరేషన్‌లోని కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తన ఇల్లు నిర్మాణం పునాదుల వరకు పూర్తయిందని అయితే అంతవరకు ఫోటో తీసి పంపడానికి గాను పంచాయితీ కార్యదర్శి పి. మహబూబ్ అలీ 10 వేల రూపాయిలు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇప్పటికే తాము 5వేల రూపాయిలు ఇచ్చామని అయినప్పటికీ ఇంటి పునాదుల ఫోటోను అప్‌లోడ్ చేయలేదని ఫిర్యాదు చేశారు. విచారణలో ఫోన్ పే ద్వారా అతనికి డబ్బులు చెల్లించినట్లు అధికారుల విచారణలో తేలింది.

**మరో కార్యదర్శిపై కూడా...**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం మాజిద్‌పూర్ కు చెందిన కల్లె సత్యాలు అనే ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు నేరుగా కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి తమ పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర పలు రకాలుగా సమస్యలు సృష్టించి వేధిస్తున్నారని, 20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఇల్లు బేస్‌మెంట్ వరకు పూర్తయిందని , ఇప్పుడు గ్రామ పైప్‌లైన్‌కు అడ్డంగా ఉందని చెప్పి ఇంటి ఫోటో కూడా తీయకుండా వేధిస్తున్నారని ఆమె కాల్‌సెంటర్‌కు తెలిపారు. 2నెలలుగా నరకం అనుభవిస్తున్నామని, తమ కుటుంబం ఆత్మహత్య చేసుకుంటామని చెబితే అలాగే చేస్కోండి అంటూ సమాధానమిస్తున్నారని ఆమె తెలిపారు. దీనిపై అధికారులు లోతైన విచారణ జరుగుతున్నారు .

**ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు ఫిర్యాదు- కేసు నమోదు**

నాగర్ కర్నూలు జిల్లా తాండూరు మండలం సిర్సవాడ గ్రామానికి చెందిన ఏదుల భీమమ్మ అనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారు చేపట్టిన ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతూ, ఆమెను బెదిరించి డబ్బు వసూలు చేసినట్లు అందిన ఫిర్యాదుపై స్థానిక పోలీసుల కేసు నమోదు చేశారు. ఆమె ఫిర్యాదులోని వివరాల ప్రకారం భీమమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుకాగా ఆమె బావ ఏదుల నారాయణ తన భార్య పిల్లలతో కలిసి ఇంటి నిర్మాణాన్ని అడ్డుపడ్డారు. నారాయణకు అండగా నిలిచిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చిక్కోండ్ర మల్లేష్ జోక్యం చేసుకొని 25వేల రూపాయిలను డిమాండ్ చేశాడు. దీంతో భయపడిన భీమమ్మ 10 వేల రూపాయిలను మల్లేష్‌కు ఇచ్చారు. అయినప్పటికీ ఏదుల నారాయణకు మల్లేష్ మద్దతుగా నిలిచి తనను మోసం చేశారని , తన ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతున్నందున వీరందరిపై తగు చర్యలు తీసుకోవాలని భీమమ్మ తాండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన పోలీసులు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మల్లేష్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

**పేదోడి నుంచి పైసా వసూలు చేసిన క్షమించేది లేదు : మంత్రి పొంగులేటి**

పేదవాడి సొంతింటి కలను నెరవర్చే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని పేదవాడి నుంచి పైసా వసూలు చేసిన సహించబోమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లాలోని పంచాయితీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మాజిద్‌పూర్ గ్రామ కార్యదర్శిపై లోతైన విచారణకు ఆదేశించామన్నారు.

అలాగే నాగర్ కర్నూల్ జిల్లా తాండూరు మండలంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశామని తెలిపారు.. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్దిదారుల నుంచి లంచం అడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బందిపెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదును తక్షణం ఆయా జిల్లా కలెక్టర్ , ఎస్పీకి పంపడంతోపాటు సచివాలయంలోని తన కార్యాలయానికి కూడా పంపించాలని అధికారులకు సూచించామని వివరించారు. ఇటువంటి ఫిర్యాదులపై తమ కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని తెలిపారు. లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో యాక్షన్ తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి పట్టించుకోలేదు, కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పేదల నుంచి డబ్బులు డిమాండ్ చేయడం బాధాకరం, బాధితులు నిర్భయంగా ఇందిరమ్మ కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేస్తే దోషులను వదిలిపెట్టబోమని అన్నారు.

## సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ..

వారధిగా నిలిచిందని అభినందించారు. నాణ్యమైన విత్తనాల తయారీలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఒక కోటి క్వింటాళ్ల విత్తనాలలో 75 లక్షల క్వింటాళ్లు వరి, 10 లక్షల క్వింటాళ్లు మొక్కజొన్న, మరో 10 లక్షల క్వింటాళ్లు జొన్నలు, చిరుధాన్యాలుగా ఉత్పత్తి అవుతున్నాయని వివరించారు. ప్రస్తుతం దాదాపు 8 లక్షల ఎకరాల్లో విత్తన ఉత్పత్తి సాగుతో పాటు 3.5 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగా ఈ రంగంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం రూ.2,000 కోట్ల విలువైన ఒక లక్ష టన్నుల విత్తనం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతుందని, ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాల వలన అంతర్జాతీయ మార్కెట్‌లో తెలంగాణ విత్తనాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. రైతుల కష్టం, క్రమశిక్షణ, అవగాహన వలనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1,30,000 ఎకరాల్లో సాగుతున్న ఆయిల్ ఫామ్, భవిష్యత్తులో మరింత విస్తరించి రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనుందని స్పష్టం చేశారు. "ప్రతి రైతు నాటే విత్తనమే అతని భవిష్యత్తు. విత్తనం నాణ్యత కలిగినదైతే రైతు నమ్మకం పెరుగుతుంది. నాణ్యత తగ్గితే రైతు పంట మాత్రమే కాదు, అతని ఆదాయం, కుటుంబ జీవనం, దేశ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుంది" అని మంత్రి హెచ్చరించారు. రాబోయే 25 ఏళ్లలో "quantity" కంటే "quality"కి ప్రాధాన్యం ఇవ్వాలని సీడ్మెన్ అసోసియేషన్‌కు సూచించారు. నిజాయితీగా పనిచేసే విత్తన కంపెనీలను ప్రోత్సాహించడం, నకిలీ విత్తనాలనుంచి రైతులను రక్షించడం %-% రెండూ ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్యాల సాధనకు విత్తన చట్ట సవరణలు తీసుకొస్తున్నామని, ప్రస్తుతం అవి ముసాయిదా దశలో ఉన్నాయని తెలిపారు. సీడ్ ఇండస్ట్రీ అభివృద్ధికి అవసరమైన అన్ని సహకారాలు అందించేందుకు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. గతేడాది తెలంగాణలో నిర్వహించిన వరల్డ్ రైస్ సమ్మిట్, ఇటీవలి ఇండో-ఆఫ్రికన్ సీడ్ సమ్మిట్‌ల ద్వారా రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. విత్తనాలను సరఫరా చేయడమే కాకుండా జ్ఞానాన్ని పంచే కేంద్రంగా కూడా తెలంగాణ నిలిచిందని తెలిపారు. 1995 నుండి రైతులు, కంపెనీలు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వాల మధ్య అనుసంధానంగా పని చేస్తూ విత్తన రంగానికి విశేష సేవలందించినందుకు సీడ్మెన్ అసోసియేషన్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్తులో కఠినమైన నాణ్యత ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని, వాతావరణ మార్పులకు తట్టుకునే కొత్త హైబ్రిడ్ల అభివృద్ధికి పరిశోధనలో పెట్టుబడులు పెంచాలని, ఆహార ధాన్యాలే కాకుండా ఉద్యానపంటలకు ముఖ్యంగా అధిక దిగుబడి ఇచ్చే కూరగాయ విత్తనాలను రూపొందించాలని మంత్రి సూచించారు. ఆఫ్రికా, ఆసియా దేశాలకు విత్తన ఎగుమతులు విస్తరించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం%-%విశ్వవిద్యాలయాలు%-%పరిశ్రమ%-%రైతులు కలిసి బలమైన భాగస్వామ్యం ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు. దళారుల వద్ద లేబుల్ లేని లూస్ ప్యాకింగ్ విత్తనాలు కొనవద్దని, ప్రభుత్వ లైసెన్స్ షాపుల్లో మాత్రమే విత్తనాలు కొనాలని రైతులకు సూచించారు. %ు% రకం పత్తి విత్తనాల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందనీ, అవి అమ్మే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. "తెలంగాణ నుండి బయటికి వెళ్లే ప్రతి విత్తనం నాణ్యత, ఉత్పాదకత, రైతు సుభిక్షతకు హామీగా నిలవాలి. తెలంగాణను సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా మాత్రమే కాకుండా, గ్లోబల్ సీడ్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేందుకు అందరం కలసి కృషి చేద్దాం" అని మంత్రి తుమ్మల సంకల్పబద్ధంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీడ్ మెన్ అసోషియేషన్ సభ్యులు, వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతు న్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ- చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

వెలుతురు

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ గా గుంటి నాగేష్ నియామకం



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:** ఈ నెల శనివారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇట్టి జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాజకీయ చైర్మన్ గుంటి నాగేష్ ని నియమించినందులకు బిసి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు ప్రభుత్వానికి గుంటి నాగేష్ గారు కృతజ్ఞతలు తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు, బీసీ రాజ్యాధికారం కొరకుమంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగాధనుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు వారి ఉద్యమ స్ఫూర్తి తో,మనమంతా తెలంగాణ రైసింజ్ కొరకు, బీసీ రాజ్యాధికారం కొరకు ఉద్యమించాలని గుంటి నాగేష్ కోరారు. బాపూజీ జయంతి ఉత్సవాలలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించాలని గుంటి నాగేష్ కోరారు. బాపూజీ ఆశయసాధన కోసం వారి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలనీ నాగేష్ కోరారు.

## స్వచ్ఛతా హీ సేవ 2025

- సీజీవో టవర్స్‌లో 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాథ్' కార్యక్రమాన్ని నిర్వహించిన పీఐబీ హైదరాబాద్
- ప్రతిజ్ఞ, పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 25, 2025:** స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగమైన స్వచ్ఛతా హీ సేవ 2025లో భాగంగా కవాడీగూడలోని సీజీవో టవర్స్‌లో 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాథ్' కార్యక్రమాన్ని పీఐబీ హైదరాబాద్ నిర్వహించింది. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన భారత్ సాధనకు తమ అంకిత భావాన్ని తెలియజేస్తూ.. పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయడంతో ఈ కార్యక్రమం మొదలైంది. పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య యోధులను సత్కరించారు. ఈ సందర్భంగా పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్, ఐఐఎస్ మాట్లాడుతూ.. "పారిశుద్ధ్యం కేవలం ఒక్క రోజుకే పరిమితమైన కార్యక్రమం కాదు. అది నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత. ప్రధానమంత్రి పిలుపు మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భారత్ నిర్మాణంలో అందరూ భాగస్వాములవుతాం" అని తెలియజేశారు. 'ఏక్ తరీక్, ఏక్ గంట, ఏక్ సాథ్' అన్న ప్రధానమంత్రి పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ దార్శనికతను సాధించేందుకు సమష్టి కృషి అవసరమనే సందేశాన్ని బలపరుస్తూ.. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అధికారి శ్రీమతి వర్గంటి గాయత్రి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ అశ్వనీ కుమార్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు, ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలా మక్తల్ నియోజకవర్గ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఉండాలి

\- మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ చేపట్టింది.మక్తల్ నియోజకవర్గానికి సంబంధించిన స్కూల్ భవనం నిర్మాణ డిజైన్ గురువారం మంత్రి గారి అధికారిక నివాసంలో మంత్రి కి చూపించారు. డిజైన్ పరిశీలించి మంత్రి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అనేకమంది క్రీడాకారులను,శాస్త్రవేత్తలను, ప్రొఫెసర్లను,రాజకీయ నాయకులను ఇతర మేధావులను ప్రపంచానికి పరిచయం చేసింది.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కూడ భవిష్యత్తు మేధావులను తీర్చిదిద్దే వేదిక కావాలి.అందుకు ఉస్మానియా యూనివర్సిటీ స్ఫూర్తి విద్యార్థుల్లో కలగాలని ఆ విధంగా డిజైన్లు మార్పులు చేయాలని సూచించారు.25 ఎకరాలకు అదనంగా పక్కనే ఉన్న 10 కూడ కలుపుకొని మొత్తం 35 ఎకరాల్లో 25 ఎకరాల్లో భవనం 10 ఎకరాల్లో గ్రౌండ్ వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి.భూ సేకరణ తక్షణమే పూర్తి చేయాలి అని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సమావేశంలో అధికారులు ఈఈ రామచందర్ ,తదితర అధికారులు పాల్గొన్నారు

## రాష్ట్రపతి చే అవార్డు అందుకున్న న్యాక్ సీనియర్ ఇన్ స్ట్రక్టర్ స్నేహలతను అభినందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

- యువతలో స్కిల్ డెవల్మపెంట్ పెంపొందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- నల్గొండలో అతి త్వరలో అందుబాటులోకి రానున్న స్కిల్ డెవల్మపెంట్ సెంటర్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:** నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్ష న్(NAC) ను అత్యుత్తమ స్కిల్ డెవల్మపెంట్ వేదికగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, న్యాక్ వైస్ చైర్మన్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు విద్యార్థుల్లో స్కిల్ డెవల్మపెంట్ పెంపొందించాలనే లక్ష్యంతో ఇప్పటికే ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవల్మపెంట్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. సెప్టెంబర్ 5న టీచర్స్ డే పురస్కరించుకొని ఢిల్లీలో రాష్ట్ర పతి చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్న న్యాక్ సీనియర్ ఇన్ స్ట్రక్టర్ స్నేహలత మంత్రిని గురువారం మంత్రుల నివాస సముదాయంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ విభాగంలో ఉత్తమ టీచర్స్ అవార్డు అందుకున్న ఆమెను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. శాలువాతో సత్కరించి,ఆమె పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన అందించిన సేవలను మెచ్చుకున్నారు. న్యాక్ ద్వారా నిరుద్యోగ యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా, కరీంనగర్, జగిత్యాల పట్టణాల్లో నిరుద్యోగ యువతకు సర్టిఫికెట్ కోర్సులు, ఉద్యోగ అవకాశాలు కల్పించే వృత్తివిద్యా కోర్సులను అందిస్తూ, ఉత్తమ బోధన అందించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని మంత్రి కొనియాడారు.

దేశ వ్యాప్తంగా 13 మంది ఈ వార్డుకు ఎంపికైతే తెలంగాణ నుండి న్యాక్ ఇన్ స్ట్రక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న హన్మకొండకు చెందిన నక్క స్నేహలతకు అవార్డు రావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణం అన్నారు. నల్గొండలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అతి త్వరలో అందుబాటులోకి రానుందని,ఉమ్మడి జిల్లా యువతలో ప్రపంచంతో పోటీపడే నైపుణ్యం పెంపొందించేందుకు ఈ సెంటర్ ఉపయోగపడనుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. నైపుణ్యాలకు ఉత్తమ వేదికగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్ష న్ ను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్న మంత్రి, ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు దక్కడంతో న్యాక్ ఫ్యాకల్టీ,సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. స్నేహలతను ప్రోత్సహించిన న్యాక్ డైరెక్టర్ శాంతి శ్రీ ని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

## గొప్ప మానవతావాది దీన్ దయాళ్

- అంత్యోదయ సిద్ధాంతకర్త
- పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసిన కేంద్ర మంత్రి





**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 25:** "కొందరు మరణించే వరకు జీవిస్తారు. కొందరు మరణించాక కూడా జీవిస్తూనే ఉంటారు. రెండో కోవకు చెందిన గొప్ప వ్యక్తి, మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. నవజ్యోల భారత మహానాయకుడు. మహోన్నతమైన ఈ శతాబ్దపు రుషి. గొప్ప రచయిత. పాత్రికేయుడు. రాజనీతిజ్ఞుడు. ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నతుడు."అని శ్లాఘించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. ఈరోజు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. అనంతరం దీన్ దయాళ్ సేవలను స్మరిస్తూ ప్రకటన విడుదల విడుదల చేశారు. "ఈ దేశంలో భోజనం లేకుండా ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. అధికారమే పరమావధిగా కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయాలను కొనసాగించాలని చెప్పిన గొప్ప వ్యక్తి"అని కొనియాడారు. దేశ రక్షణ కోసం నిరంతరం సిద్ధంగా ఉండాలని భారత సైన్యంతోపాటు జన సంఘ్ కార్యకర్తలను కూడా పాకిస్తాన్ తో జరిగిన యుద్ధానికి పంపిన గొప్ప దేశభక్తుడు దీన దయాళ్ అని పేర్కొన్నారు



## ఫైటర్ జెట్ 'సిమ్యులేటర్ల' తయారీలో ఆవిష్కరణల నగరం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:** డ్రోన్లు, క్షిపణులు, విమానాల విడిభాగాలు, రక్షణరంగ ఉత్పత్తులతో దేశం దృష్టిని ఆకర్షిస్తున్న హైదరాబాద్ మరో భారీ ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో టీ-వర్క్స్ వేదికగా యుద్ధ విమానాల ఫ్లైట్ సిమ్యులేటర్ రూపుదిద్దుకుంటోంది. ఎయిర్ ఫోర్స్, నేవీ యుద్ధ విమానాల పైలట్ల శిక్షణ కోసం అవసరమయ్యే లెవెల్-డి ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్లను ఇప్పటి దాకా భారీ వ్యయంతో అమెరికా, యూరప్ లనుంచి దిగుమతి చేసుకుంటుండగా ఇకపై ఆ అవసరం ఉండదు. పైగా మనమే అగ్రదేశాలకు ఎగుమతి చేయగలిగే సాంకేతిక వృద్ధి చెందుతుంది. ఎయిర్ ఫోర్సులో పైలట్లుగా ఎంపికైన అభ్యర్థులకు మొదట ఫ్లైట్ సిమ్యులేటర్లలో ట్రెయినింగ్ ఇస్తారు. విమానం ఎగిరే కృత్రిమ వాతావరణాన్ని సృష్టించే సిమ్యులేటర్లు నిజంగా ఎయిర్ క్రాఫ్ట్ ను గాలిలో నడిపిన అనుభూతిని, అనుభవాన్ని ఇస్తాయి. కాక్ పిట్ లో కూర్చుని బయటి నుంచి శిక్షకులు ఇచ్చే సూచనల ప్రకారం ఎలక్ట్రానిక్ వ్యవస్థను నియంత్రించాల్సి ఉంటుంది. విమానం టేకాఫ్, ల్యాండింగ్, తలకిందులుగా ఎగరడం లాంటి అన్ని రకాల విన్యాసాల శిక్షణ సిమ్యులేటర్ ద్వారా లభిస్తుంది. యుద్ధ విమానాల్లో ఉండే, ఎలక్ట్రానిక్, ఆటోమేటిక్ నియంత్రణ వ్యవస్థలన్నీ ఇందులో ఉంటాయి. ఎదురుగా అర్ధ చంద్రాకారంలో ఉండే స్క్రీన్ పైన ఫైటర్ జెట్ కదులుతున్న దృశ్యాలు ఆవిష్కృతమవుతుంటాయి. యాక్సియల్ ఏరో ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఈ సిమ్యులేటర్ల తయారీకి అన్ని అనుమతులు సాధించి వాణిజ్య ఉత్పత్తి మొదలు పెట్టింది. వచ్చే మూడేళ్లలో ఐదు సిమ్యులేటర్లను సరఫరా చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ నెలకొల్పిన ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్స్ లెన్స్ (Innovations for Defence Excellence-iDEX) తో భారీ ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రస్తుతం మన ఎయిర్ ఫోర్స్ దిగుమతి చేసుకుంటున్న ఒక్కో ఫైటర్ జెట్ సిమ్యులేటర్ వ్యయం రూ.50 కోట్ల దాకా ఉండగా, యాక్సియల్ ఏరో రూ.25-30 కోట్లకే అందజేస్తుంది. టీ-వర్క్స్ లో పరిశోధనలు సాగిస్తున్న ఈ సంస్థ ఎయిర్ ఫోర్స్, నేవీ అవసరాలకు తగిన విధంగా ఫ్లైట్ సిమ్యులేటర్లను తయారు చేయడానికి సర్వం సిద్ధం చేసుకుంది. ఇటీవల టీ-వర్క్స్ ను సందర్శించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దాదాపు రెండు గంటల సేపు పరిశోధనల పురోగతిని పరిశీలించి, ఇంజనీర్లనతో సమీక్ష నిర్వహించారు. తక్కువ సమయంలో క్లిష్టమైన పరిశోధనలను పూర్తి చేసి ఆర్డర్లు సాధించినందుకు ప్రత్యకంగా ప్రశంసించారు. సాధ్యమైనంత త్వరలో అత్యాధునిక సిమ్యులేటర్లను రూపొందించి విశ్వనగరం హైదరాబాద్ కీర్తిని జెట్ వేగంతో గగన తలానికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సిమ్యులేటర్ల మరో ప్రత్యేకత ఏమిటంటే దిగుమతి చేసుకునే వాటికంటే అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉంటాయి. దిగుమతి చేసుకునేవి దిగువన పీఠం నుంచి అన్ని వైపులా 30 డిగ్రీల మేర మాత్రమే వంగడం లేవడం చేయగలుగుతాయి. యాక్సియల్ ఏరో రూపొందిస్తున్న సిమ్యులేటర్లు 360 డిగ్రీల మేర తిరుగగలిగే స్టివార్టు ప్లాట్ ఫామ్ ను కలిగి ఉంటాయి. దీని వల్ల యుద్ధ క్షేత్రంలో శత్రువుకు దొరకకుండా తప్పించుకునేందుకు ఫైటర్ జెట్లను నడిపించే పైలట్లు అనుసరించే విన్యాసాలన్నీ ఇందులో సాధ్యమవుతాయి. సిమ్యులేటర్ల వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైతే విడిభాగాలు అందించే అనుబంధ పరిశ్రమలు పుట్టుకొస్తాయి. ఎంఎస్ ఎంఇ రంగం కూడా ప్రయోజనం పొందుతుంది. భవిష్యత్తులో హైదరాబాద్ ఫ్లైట్ సిమ్యులేటర్ల ఉత్పత్తి కేంద్రంగా నిలుస్తుంది. విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి.



ఫైటర్ జెట్ కాక్ పిట్ సిమ్యులేటర్లో మంత్రి శ్రీధర్ బాబు. చిత్రంలో టి- వర్క్స్ సిఇఓ జోగిందర్ తనికెళ్ల కూడా ఉన్నారు.

## రైతుల భూహక్కులకు మొదటి ప్రాధాన్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద ఎంట్రీ అండ్ ఎగ్జిట్ వద్ద గ్రీన్ ఫీల్డ్ హై వే పనుల పరిశీలన

**పెనుబల్లి వెలుతురు సెప్టెంబర్ 25:** ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలో భూములు కోల్పోయే రైతుల బాధను ప్రభుత్వం సున్నితంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. వారి భూ హక్కులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.

### హైవే పనుల పరిశీలన

మంత్రి శ్రీనివాస రెడ్డి పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద హైవే పనులను ఎంట్రీ - ఎగ్జిట్ ప్రాంతంలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికే ఇచ్చిన ధరకు అదనంగా 12 శాతం నష్టపరిహారం రైతుల డిమాండ్ ప్రకారం చెల్లించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు.

### మిగిలిన ముక్కల భూములకూ నష్టపరిహారం

హైవే నిర్మాణంలో ముక్కలుగా మిగిలిన రైతు భూములకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని మంత్రి సూచించారు. రైతుల సాగు ప్రక్రియకు ఇబ్బంది కలగకుండా సర్వీస్ రోడ్లను నిర్మించాలని ఆదేశించారు. అలాగే అవసరమైన మేర డ్రెయిన్‌లను కూడా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎన్‌హెచ్ఏఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సంపాదకీయం.. అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి




అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయులు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్ధాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.

# ఉచిత రేషన్ పెరుగుతూనే ఉంటే, పేదరికం తగ్గిందని ఎలా నమ్మాలి?



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

**దేశంలో పేదరికం తగ్గుతున్నదని కేంద్ర ప్రభుత్వం తరచూ గట్టిగా చెబుతోంది. నరేంద్ర మోడీ మాటల్లో ఇది "పాత పాట" లాగా వినిపిస్తున్నా, వాస్తవ పరిస్థితులు మాత్రం అంత సులభంగా అంగీకరించదగినవిగా కనిపించడం లేదు. నిజంగా పేదలు తగ్గిపోయారనుకుంటే, వారికి ఉచితంగా లేదా సబ్సిడీపై ఇచ్చే బియ్యం, గోధుమలు, ఇతర ఆహార పదార్థాల పంపిణీ కూడా తగ్గాలి. కానీ గత కొన్నేళ్లలో ఈ పంపిణీ పెరిగింది. అంటే ఇంకా పేదల సంఖ్య ఎక్కువగానే ఉందని, లేదా దారిద్ర్య స్థాయిని కొలిచే పద్ధతులు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడం లేదని అర్థమవుతోంది.ఒకవైపు పేదరికం తగ్గిందని నివేదికలు చెబుతుంటే, మరోవైపు ప్రభుత్వాలు ఉచిత బియ్యం, గ్యాస్, పెన్షన్లు, వైద్యసేవలు వంటి సంక్షేమ పథకాలపై మరింత ఖర్చు చేయడం విరుద్ధత కాదా? ఇది రెండు విషయాలను స్పష్టపరుస్తోంది. ఒకటిసర్వేలు, సూచీలు, నివేదికలు వాస్తవానికి దూరంగా ఉండవచ్చు. రెండవదిప్రజల జీవన ప్రమాణాలు, ఆదాయం స్థాయిలు, ఉపాధి అవకాశాలు ఇంకా సరైన స్థాయికి చేరలేదనే వాస్తవం.కరోనా సమయంలో లక్షలాది మంది ఆకలితో, నిరుద్యోగంతో ఇబ్బంది పడటం ఈ విరుద్ధతను మరింత స్పష్టంగా చూపించింది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు, పట్టణాల్లో చిన్నతరహా కార్మికులకు స్థిరమైన ఉపాధి లేకపోవడం, ధరల పెరుగుదల వల్ల రోజువారీ అవసరాలు తీర్చుకోవడంలో ఇబ్బంది ఉండటం, పేదరికం తగ్గుతుందనే వాదనను ఖండిస్తోంది.అందువల్ల, పేదరికం తగ్గుతోందనే గణాంకాలు కాగితంపై ఉన్నప్పటికీ, వాస్తవ జీవితంలో పేదల బాధలు, ప్రభుత్వ సహాయం అవసరం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. నిజమైన అభివృద్ధి అంటే పేదలు బియ్యం కోసం క్యూలో నిలబడకుండా, తాము సంపాదించిన దానితో తాము గౌరవంగా జీవించే స్థాయికి చేరుకోవడమే.**

దేశంలో పేదరికం తగ్గుముఖం పడుతున్నది. ప్రపంచ బ్యాంకు నివేదికలను అనుసరించి, 2015-16 ఆర్థిక సంవత్సరంలో 24.85శాతంగా ఉన్న పేదరిక పాయింట్ల సూచీ క్రమంగా తగ్గుతూ, 2019-2021 ఆర్థిక సంవత్సరం నాటికి 14.96 శాతానికి చేరింది. అంటే, గణనీయమైన 9.89 శాతం పాయింట్ల క్షీణతను నమోదు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 32.59 శాతం నుంచి 19.28శాతానికి తగ్గింది. దేశంలో పేదల సంఖ్య తగ్గుతున్నదని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి'... ఇదీ కేంద్రంలోని నరేంద్ర మోడీ తరచు పాడుతున్న పాత పాట. ఈ గణాంకాలను రూపొందించడా నికి ప్రపంచ బ్యాంకు అనుసరించిన విధానం ఏమిటో ఎవరికీ తెలి యదు. ఏఏ అంశాలను ప్రాతిపదికగా తీసుకొని, దారిద్ర్యం రేటు తగ్గిందని చెప్పిందనే ప్రశ్నకు సమాధానం లేదు. కేంద్రం వాదన నిజ మైతే, అంత్యోదయ అన్న యోజన (ఎఎవై) వంటి పథకాలు ఎవరి కోసం పేదలు తగ్గుతున్నప్పుడు, పేదలకు ఉచితంగా లేదా సబ్సి డీపై ప్రభుత్వాలు సరఫరా చేసే ఆహార ధాన్యాలు, ఇతర ఆహారోత్ప త్తుల పంపిణీ కూడా తగ్గాలి కదా అందుకు భిన్నంగా పెరగడానికి కారణం ఏమిటి ఇలాంటి ఎన్నో ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. వాస్తవ పరిస్థితులనుగానీ, దారిద్ర్య రేఖకు దిగువన ఉంటున్న ప్రజల దుస్థితులనుగానీ ప్రతిబింబించని సర్వేలు, నివేదికలు, సూచీలు ఎవ రిని ఉద్ధరించడానికో అర్థం కాదు. మన దేశం కూడా అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూల దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 17న నిర్వహించుకు న్నప్పటికీ, లక్ష్యాల దిశగా అడుగులు పడడం లేదు. ఆహారోత్పత్తి, సరఫరా, పంపిణీ, వ్యాపారం వంటి అంశాలతో పాటు ఆకలి, దారిద్ర్యం, ఆదాయ పంపిణీలో అసమానతలు, పేదరిక నిర్మూలన తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించడం, వాస్తవాలను గుర్తించడం, సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయడం చాలాకాలంగా జరగడం లేదు. పేదరిక నిర్మూలన కోసం ఇప్పటి వరకూ ఒక స్పష్టమైన కార్యా చరణ కూడా లేదంటే, పేదల పరిస్థితులను మెరుగుపరచడానికి, ఆహార కొరతను తీర్చడానికి, దారిద్ర్య రేఖకు ఎగువ స్థాయికి వారిని చేర్చడానికి ప్రభుత్వాలు కృషి చేయడం లేదని స్పష్టమవుతున్నది. ఇటీవల కాలంలో పురోగతి, సాంకేతికాభివృద్ధి, సంపద, ఆదా యాల్లో వ్యత్యాసాలు తీవ్రమౌతున్నాయి. సంపన్నదేశాలు, పేదదే శాల మధ్య అగాథం పెరుగుతున్నది. దేశంలోని వివిధ వర్గాలమధ్య తేడాలు ఆందోళనకరమైన స్థాయికి చేరుతున్నాయి. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేసే సంస్థలను కూడా ప్రపంచ కుబేరులు, అగ్రరాజ్యాలే శాసిస్తున్నాయన్నది చేదు నిజం. అందుకే, లేనివి ఉన్నట్టు.. ఉన్నవి లేనట్టు కనికట్టు చేసే నివేదికలు.. గణాంకాలు.. సూచీలు పుట్టుకొస్తున్నాయి. మానవ జాతి పరిణామ క్రమంలో, మనిషి తన మనుగడ కోసం ఒకరినొకర్ని చంపటం, బానిసలుగా మార్చుకోవటం, క్రూరమైన శ్రమదోపిడీ చేయడం వంటి అరాచకాలు చోటు చేసుకున్నాయి. అవే పరిస్థితులు కొద్దిగా రూపురేఖలను మార్చుకొని ఇప్పటికీ కొనసాగుతునే ఉన్నాయి. దేశంలో దారిద్ర్యంతాండవిస్తునే ఉంది. 2030లోగా ప్రపంచంలో ఆకలి, పేదరికం వంటి రుగ్మత లను రూపుమాపి, పర్యావరణాన్ని మెరుగుపరచుకొని, వాతావరణ మార్పులను నిలవరించాలన్న బృహత్తర లక్ష్యాలతో ప్రపంచ సంస్థలు ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, ఆశించిన ఫలితాలు రావడం లేదు. భారత్లోలోని పరిస్థితి ప్రపంచంలోని చాలా దేశాల మాదిరిగానే ఉంది. కులాలు, మతాలు, తెగల మధ్య విద్వేషాలు, వైషమ్యాలను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలకు ఆకలి, దారిద్ర్యం, నిరక్షరాస్యత, అనా రోగ్యం వంటి రుగ్మతలపై పోరాడాలన్న ధ్యాస ఎక్కడ పేదరిక నిర్మూలనకు తీరిక ఎక్కడ పేదరికం తగ్గుతున్నదని చెప్పే మాట లకు, వాస్తవ గణాంకాలకు మధ్య ఎంతో తేడా కనిపిస్తున్నది. 2017లో దేశ ప్రజల్లో 13.2 శాతం మంది ఆకలితో బాధపడినట్టు అంచనా. 2018లో అన్నార్తుల శాతం 13.3 శాతానికి పెరిగింది. 2019లో 14.6శాతానికి చేరింది. 2020లో అది మరింత పెరిగి 16.3శాతంగా నమోదైంది. 2022లో ప్రపంచ ఆహార, వ్యవసాయసంస్థ 'ఆహార భద్రత, పోషక విలువలపై విడుదల చేసిన నివేదికలో భారతదేశంలో 22.43కోట్ల మందికి సరైన ఆహారం లభించటంలే దని పేర్కొంది.



ప్రపంచంలో అర్ధాకలితో బాధపడుతున్న వారిలో నాలుగో వంతు భారతదేశంలోనే ఉన్నారని స్పష్టం చేసింది. దేశ జనా భాలో 16శాతం మంది అర్ధాకలితో ఉండటం ఆహార స్వయం సమృ ద్ధిని సాధించిన భారతదేశానికి ఒక మచ్చగా మిగిలింది. రోజుకి 7,000 మంది చొప్పున సంవత్సరానికి 25 లక్షల మంది ఆకలి వల్ల మరణిస్తున్నారని అంచనా. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఐదో స్థానాన్ని సంపాదించామని, ఈ క్రమంలో బ్రిటన్ను ఆరో స్థానానికి నెట్టేశామని పదేపదే చెప్పుకొంటూ, భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందనే ఆశలు కల్పిస్తున్న మోడీ సర్కారు దారిద్ర్య నిర్మూలనకు సిద్ధం చేసిన ప్రణాళికలు, అనుసరిస్తున్న విధానాలు ఏవైనా ఉన్నాయో లేవో తెలియని పరిస్థితి. దారిద్ర్యం తగ్గింది అని ప్రభుత్వం అంటున్నది. అన్నార్తుల సంఖ్య పెరిగిందని ఐరోపా నుంచి వెలువడే 'ఆకలి సూచీలు' చెప్తున్నాయి. ఆకలి, అర్ధాకలితోఅలమటిస్తున్న వారు ఎక్కువగా ఉన్న 125 దేశాల జాబితాలో భార తేది 111వ స్థానం. పేదరికం తగ్గినప్పుడు, ఆకలి కేకలు ఎందుకు పెరుగుతాయో మోడీ సర్కారే వివరించాలి.

ఆరోగ్యం, పౌష్టికాహారం, ఉత్తమ విద్య, మెరుగైన వైద్యం వంటి అంశాలతో అభివృద్ధి లేదా పేద రికం ముడిపడి ఉంటుంది. దేశంలో తలసరి పౌష్టికాహార విని యోగం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సర్వేలే చెప్తున్నాయి. అయితే, అవే లెక్కలను అంగీకరించడానికి సుముఖంగా లేదు. ప్రజలు ఉద్దేశపూ ర్వకంగానే ఆహార వినియోగాన్ని తగ్గించి, తద్వారా మిగిలిన సొమ్మును దాచుకొని, ధనవంతులుగా మారాలనే ఉద్దేశాన్ని కనబర చడమే ఇందుకు కారణమని తలాతోకా లేని వివరణ ఇచ్చింది. అంటే, ప్రజలు ఉద్దేశపూర్వకంగానే పోషకాహారాన్ని తీసుకోవడం లేదని ప్రభుత్వ ఉద్దేశం. గర్భిణులకు, చిన్నారులకు ఆహారాన్ని తగ్గించి డబ్బు చేసే కుటుంబాలు ఎక్కడ ఉన్నాయో ఈ వివరణ ఇచ్చిన ప్రభుత్వానికే తెలియాలి. ఈ వాదన సరైనదే అనుకున్నా... ప్రజలు తమ ప్రాణాలను పణంగాపెట్టి, పౌష్టికాహారాన్ని వినియోగిం చకుండా దాచుకున్న సొమ్ముతో ధనవంతులవడం పేదరిక నిర్మూ లకు కొలమానమా అది ప్రభుత్వం సాధించిన ఘనతనా మన కంటే ఎంతో వెనుకబడిన దేశాలైన శ్రీలంక (64వ స్థానం), నేపాల్ (81వ స్థానం), బంగ్లాదేశ్ (84వ స్థానం), పాకిస్తాన్ (99వ స్థానం) కూడా ఆకలి సూచీలో మనకంటే మెరుగైన స్థితిలో ఉన్నాయి. ఇకపేదరికం తగ్గినా రేషన్-ఆహార పంపిణీలు తగ్గడం లేదంటే ఎందుకు ప్రభుత్వం చెప్పే 'పేదల సంఖ్య తగ్గిందని' భావన నిజమైతే, పబ్లిక్ రేషన్/సబ్సిడీ అవసరం తగ్గాలి అనే లాజిక్ కనిపిస్తుంది. కానీ నిజ జీవితం కాస్త వేరుగా ఉంటుంది: ప్రజలకు అందే పౌష్టిక విలువలు, క్లుప్తముగా ఉండే ఉద్యోగం లేకుండా వచ్చిన ఆదాయ-పాడు, మిగిలిన కుటుంబ ఖర్చులకు తగ్గించుకునే ఆహారం వంటి పద్ధతులు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం సరిపోకపోవచ్చు. అంటే పేదరికం తక్కువగా కనిపించినప్పటికీ, పౌష్టికాహారం లేదా ఆహార భద్రతలో లోటు ఉండొచ్చు ు ఇది రేషన్ డిమాండ్ ను నిలబెట్టే కారణంగా మారుతుంది. మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే గణాంకాల మార్పులోని కొన్ని భాగాలు శుభ్రమైన డేటా మార్పులు కాకుండా, రిపోర్టింగ్ మెథడాల్లలో వచ్చిన మార్పులు, సర్వే సమయాల్లో వచ్చిన వివిధత వంటి కలవల్కైన ప్రభావాలు కూడా ఉండవచ్చు.ప్రజల జీవన ప్రమాణాలతో గణాంకాల సంబంధం యథార్థ పరిశీలన అవసరంపేదరికం కొలవడంలో 'జీవన ప్రమాణం' (quality of life) ఒక కీలక ప్రమాణం. ఇది ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం, నివాస పరిస్థితి, స్వచ్ఛత, అనుకూల ఉపాధి అవకాశాల సమాహారం. కేవలం ఆదాయ గణాంకాల్ని తీసుకొని పేదరికాన్ని తీశామని చెప్పడం సరైన అపూర్వ వాదన కాదు. ప్రజల చేతిలో పక్కన పెట్టడానికి తగిన ఆదాయం వచ్చినా, ఆ ఆదాయం దీర్ఘకాలికంగా ఆరోగ్య, విద్యలో పెట్టుబడులుగా మారితేనే సమాజం మెరుగవుతుంది. అందుకే ప్రభుత్వ విధానాలు ఫ్లాట్-నాని సంకేతాల (mere numbers) కంటే, ఫలితభ్రంశమైన ప్రోగ్రాముల అమలును ప్రాధాన్యత ఇవ్వాలి.గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలపై పెట్టుబడి పెంచి, MGNREGA వంటి పథకాల ప్రతిష్టను పెంచాలిబీ చిన్న వ్యవసాయ పునర్వ్యవస్థీకరణ, రురల్ MSME లకు మద్దతు చెలామణి చేయాలి. స్వతంత్ర సమీక్ష బోర్డు ద్వారా గణాంకాల విశ్లేషణ, ప్రజా ఫలితాల మార్గదర్శకత చేయించాలి.గణాంకాలు మనకు మార్గదర్శకమైన సాధనాలే - అవి మాయా చెప్పవు కానీ మన అర్థం చేసుకోవాల్సిన కారణాలు, పద్ధతులు మరియు అమలులో ఉన్న లోపాలను కూడా చూపిస్తాయి. 2015-21 మధ్య MPIలో కనిపించే తగ్గుదల ఒక సానుకూల సంకేతం కావచ్చు కానీ అదే క్రమంలో ఆహార భద్రతలో, ప్రామాణిక పోషణలో సమస్యలు నిలవట్లే లేదా శిశు-పౌష్టిక ఇబ్బందులు పెరుగుతున్నట్లేనా ఉపాధి అవకాశాలు ఎంతవరకు స్థిరంగా ఉన్నాయి ఇలాంటి ప్రశ్నలకు సరైన, నిష్పక్షపాత, పారదర్శక సమాధానాలే ప్రజలకు నిజమైన ఉపశమనం అందిస్తాయి. గణాంకాల వెనుక పుట్టే రాజనైతిక ప్రయోజనాలకు కాదు. ప్రజల నిజ జీవితాల మార్పుకు దూరమైన విధానాలకు కాదు మనం దారితీయాలి.పేదరికం 'తగ్గింది' లేదా 'పెరిగింది' అన్న వాక్యాలు ఒకరినొకరు కాలికి నిల్చవేయాలని నేను అవసరమెసుకోను. మార్పులు ఉన్నాయంటే అవి ఏ రంగాల్లో, ఎవరి లాభానికి, ఎవరి నష్టానికి వచ్చాయో అనటం కష్టం కాకూడదు. ప్రభుత్వ నౌరూరపై ప్రజాస్వామ్య ప్రశ్నలు అడగలేమో నిర్ధించారు. కానీ సమాధానాలకు డేటా, నీతులు, అమలుపై నిజాయతీ మరియు పారదర్శకత తప్పనిసరి. 2000ల మొదలయిన ఆర్థిక మార్పుల నుంచి 2024 ఆర్థిక విధానాల వరకు యొక్క అనుభవం చెప్పేది ఇదే - గణాంకాలకంటే ప్రజల జీవన ప్రమాణాల పరిపూర్ణతమే నిజమైన విజయానికి ప్రమాణం.మోడీ సర్కారు చెప్తున్న మాటల్లో... వివరిస్తున్న లెక్కల్లో డొల్లతనం తేటతెల్ల మవుతున్నది. ఈ ఆకలి సూచీకి హేతుబద్ధత లేదని, అంతా తప్పుడు సమాచారమేనని కేంద్రం ఒక్క మాటలో కొట్టేసింది. అలాంటప్పుడు పేదరిక సూచీ ఏ విధంగా సరైనది అందులోని గణాంకాలను ప్రామాణికంగా ఎందుకు పరిగణించాలి? పేదరికం తగ్గిందని నమ్మాలి అంటే, అన్నార్తుల సంఖ్య కూడా పెరిగిదని కూడా నమ్మాలి. లేకపోతే రెంటినీ కొట్టిపారేయాలి. ఒకటి అద్భుతం.. రెండోది తప్పు అనడం బిజెపి ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనం. దేశంలో నిరు ద్యోగ సమస్య పెరిగిందనేది నిజం. ఉపాధి అవకాశాలు దారుణంగా తగ్గిపోయాయన్నది కూడా నిజమే. ఫలితంగా ప్రజల ఆదాయం... జీవన ప్రమాణం తగ్గాయన్నదీ వాస్తవమే. ఇవన్నీ పేదరికానికి లక్ష ణాలు. అంత సులభంగా బయటపడలేని విషగుండాలు. పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా తగిన మౌలిక వసతులు కల్పించడా నికి... ప్రజలకు మెరుగైన జీవితాన్ని అందించడానికి... పేదరికాన్ని తగ్గించడానికి అనువైన ప్రణాళికలను రూపొందించకుండా, గుణా త్మక ఫలితాలు అందుకునే దిశగా అడుగులు వేయకుండా.. కాగితా లను, వాటిలోని అంకెలను ఏకరువుపెడితే పేదరికం తొలగిపో తుందా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయా ప్రజలకు నివేదికలు కావు.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కావాలి. గణాంకాలు కాదు.. ద్రవ్యోల్బణం తగ్గడం, ధరలు అందుబాటులోకి రావడం అవ సరం. ఈ సర్కారు ఆ దిశగా చర్యలు చేపట్టేదెప్పుడు దేశంలో పేద రికం తగ్గేదెన్నడు ఈ భేతాళ ప్రశ్నలకు సమాధా నం అసాధ్యం.

## ఆరుట్ల గ్రామంలో ఫైవ్ స్టార్ మొబైల్ షాప్ ప్రారంభం

**- యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి**

**- మంచా లమండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 25:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో స్వయం ఉపాధి కోస కాట్రోత్ వెంకటేశ్ నాయక్ సబిత ఏర్పాటు చేసుకున్న ఫైవ్ స్టార్ మొబైల్ షాప్ను బిఆర్ఎస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు చీరల రమేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటేష్ నాయక్ స్వయం ఉపాధిలో భాగంగా మొబైల్ షాప్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరం అన్నారు వెంకటేష్ మొబైల్ వ్యాపారంలో మంచిగా అభి వృద్ధి చెందాలి అన్నారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిందం రఘుపతి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి జానీ పాషా బి ఆర్ఎస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు పున్నాం రాము జి ఎం పి ఎస్ చైర్మన్ చిందం జంగయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకు లుమొర్రి ఐలయ్య మంకు వినోద్ ముద్దం శ్రీనివాస్ గౌడ్, కటి కృష్ణ, బర్మాల వెంకటేష్, కావాలి జంగయ్య రతిఫ్, రమేష్ లింగం వస్పారి ఐలయ్య సంతోష్ రెడ్డి ప్రవీణ్ కొర్రే రవి దోమ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సీవీ ఆనంద్ కు బజరంగ్ సేన సత్కారం



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో ప్రతినిధి బృందం హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ ఐపిఎస్ ను కలిసి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మతపరమైన ఊరేగింపులను శాంతియుతంగా నిర్వహించినందుకు కమీషనర్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్సవాల సమయంలో శాంతి భద్రతలను కాపాడటంలో అవిశ్రాంతం పోలీసులు చేసిన కృషి పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఠాకూర్ వికాస్ సింగ్, మనోజ్ మొగల్గిద్ది, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ బతుకమ్మ సంబరాలు.



**బషీర్ బాగ్ వెలుతురు 25 సెప్టెంబర్ :**
గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వాయించారు ఈ సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచులందరూ కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ, వివిధ రకాల పూలను తెచ్చి ఒక్కచోట పేర్చి ఆ పూల పైన గౌరమ్మను పెట్టి పూజలు చేసి తమ కుటుంబాలు క్షేమంగా ఉండాలని కోరుకుంటారు. పువ్వులను కూడా దేవుళ్ళ లాగా పూజించే అరుదైన సంస్కృతి మన తెలంగాణ అలాంటి బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఇష్టంగా ఘనంగా జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ అధ్యక్షులు వి హనుమంతరావు ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల రెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి, సదా లక్ష్మీ, ఇందిరతో పాటు జిల్లా ప్రెసిడెంట్లు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు ,సెక్రటరీలు ,జిల్లా కమిటీ సభ్యులు, బ్లాక్ ప్రెసిడెంట్ లు ,డివిజన్ ప్రెసిడెంట్లు ,భారీ ఎత్తున మహిళలు పాల్గొని జరుపుకున్నారు.

## సెక్రటేరియట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**- తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ**

**- అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్**



**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 25 :**
తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ అన్నారు. తెలంగాణ సెక్రటేరియట్‌లో బతుకమ్మ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్ మహిళ ఉద్యోగులు, సిబ్బంది తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట చేర్చి ఆడి పాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రేమ్ హాజరై మాట్లాడుతూ పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మనదన్నారు. బతుక మ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాన్ని చాటి చెబుతుందని తెలిపారు. తెలంగాణ జీవన విధానానికి ప్రతిబింబం గా బతుకమ్మ అద్దం పడుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటేరియట్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు ఎవరు అడ్డుపడొద్దు

**- రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తే భౌతిక దాడులు చేస్తాం.**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ హెచ్చరిక**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
ఎవరి జనాభా దామాషా ప్రకారం వారు రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు 60 శాతం జనాభా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అలా అడ్డుకోవాలని చూస్తే వారిపై భౌతిక దాడులు చేస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు.ఈ రోజు దేశంలో ఎవరి జనాభా దామాషా ప్రకారం వారు రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని కేవలం బీసీలకు మాత్రమే రిజర్వేషన్లు అందని ద్రాక్షగా మారాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని అనగానే కొందరు రిజర్వేషన్ల వ్యతిరేకులు హైకోర్టుకు పోవడం సిగ్గుచేటని అన్నారు.రిజర్వేషన్లు అనేవి మా హక్కు ఆని మా నోటి కాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని అన్నారు.అగ్రవర్ణాల వారు ఈడబ్ల్యూఎస్ పేరుతో వారి జనాభా దామాషా ప్రకారం10 శాతం రిజర్వేషన్లు తీసుకుంటున్నప్పుడు మా జనాభా తమాషా ప్రకారం మాకు రిజర్వేషన్లు కల్పిస్తే మీకు కలిగే నష్టమేమిటో చెప్పాలన్నారు.

## కొంపెల్లి వెంకన్న కు ఉద్యమ నివాళులు

**ఆత్మీయులు ఆధునిక తెలంగాణ యువ రచయిత**





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
గౌడ ఉద్యమ నిర్మాత సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రతో ఒక నూతన చరిత్ర కు ఊపిరి పోసి పల్లే నుండి ప్రపంచ పటంలో సర్వాయి పాపన్న చరిత్రను విగ్రహావిష్కరణ గావించిన ఆధునిక దార్శనికుడు. తెలంగాణ చరిత్ర పైన సమగ్ర పట్టున్న అరుదైన వ్యక్తిత్వం కలిగిన బహుజన ఆలోచన పరుడు బొమ్మగాని దర్మబిక్షం , ప్రొఫేసర్ జయ శంకర్ ఇంకా ఎంతో మంది జీవిత చరిత్ర లను ఊపిరి పోసిన మహనీయుడు కొంపెల్లి వెంకన్న అంటే ఓ దిక్కార స్వరం లొంగిపోయే చెట్టు కొమ్మ కాదు ఆయన నిఠారుగా నిలిచే తాటిచెట్టంత బలమ్మైన ఉక్కు మనిషి ఆయన లేని లోటు పూడ్చలేనిది. జోహార్లు కొంపెల్లి వెంకన్న గౌడ్ అంబాల నారాయణ గౌడ్ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు

## యాచారం మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి

**- బిజెపి అధ్యక్షులు జరుపల విజయ్ నాయక్**





**యాచారం వెలుతురు సెప్టెంబర్ 25:**
దిన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యాచారం మండల కేంద్రం లో బిజెపి అధ్యక్షులు జరుపల విజయ్ నాయక్ అధ్యక్షతన జయంతి కార్యక్రమం మరియు మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఆ మహాత్ముని ఆలోచనలు అతను ఆవలంభించిన సిద్ధాంతాల వల్లనే భారతీయ జనతా పార్టీ ఈ స్థాయిలో ఉందని నరేంద్ర మోడీ కూడా అతను చెప్పిన సిద్ధాంతాలు ఆవలంబిస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు, ఇట్టి కార్యక్రమం లోబిజెపి సీనియర్ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు విష్ణు మూర్తి పంతులు,జిల్లా కార్యదర్శి రాజు, సేవ పక్వాడ జిల్లా కో కన్వినర్ మధుకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బిజెపి మాజి అధ్యక్షులు తాండ్ర రవీందర్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,దేవరకొండ ఈశ్వర్, సంతోష్ గుప్త, మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్, పత్తి రాజు, గడ్డం దయాకర్, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, కాలే శ్రీశైలం, కుంటి మల్లేష్, గంగల శ్రీశైలం,డెరంగుల యోగిశ్వర్, బొడ్డు శేఖర్, వరికుప్పల వెంకటేష్, యాచారం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విశ్వ నగరంగా హైదరాబాద్

**- ప్రజా ప్రభుత్వాన్ని జూబ్లీ హిల్స్ ఓటర్లు ఆశీర్వదించాలి**

**- మంత్రి తుమ్మల**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ కు మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. గురువారం నాడు సోమాజిగూడ బూత్ లెవల్ మీటింగ్ లో మంత్రి తుమ్మల గారు పాల్గొన్నారు. ఈ సమావేశానికి బూత్ లెవల్ ఇంచార్జ్‌లు, డివిజన్ బూత్ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు హాజరయ్యారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ బూత్ స్థాయి కార్యకర్తలకు ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు సమగ్రంగా పని చేయాలని సూచనలు, దిశానిర్దేశం ఇచ్చారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి తుమ్మల, ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం చేస్తూనే ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, అదనంగా హైదరాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. హైదరాబాద్ పై పూర్తి అవగాహన గల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి మరింత బలపడాలని పిలుపునిచ్చారు. అందరూ ఐకమత్యంతో కలిసి పని చేసి అత్యధిక మెజార్టీతో విజయాన్ని సాధించాలని మంత్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత రియాజ్ ఎలక్షన్ ఇన్ ఛార్జ్ పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ డివిజన్ ప్రభుత్వ అధికారులతో స్థానిక సమస్యలపై చర్చించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ వివిధ శాఖలు మున్సిపల్ జలమండలి మరియు శానిటేషన్ అధికారులతో కలిసి హిమాయత్ నగర్ డివిజన్ లోని సీట్ నెంబర్ పై లో పర్యటించడం జరిగిం ది. ఈ పర్యటనలో భాగంగా వారు అక్కడున్న సమస్యలను తెలుసుకుని సంబం ధిత అధికారులను వెంట నే తీర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సుశీల్ కుమార్, కాబ్రా, ఆనంద్, హేమంత్ గుప్తా, లావణ్య, సుశీల, ప్రవీణ్ పాండ్యా మరియు కాంగ్రెస్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్,జాకీ, జైస్వాల్, జై కృష్ణ, పూర్ణచందర్, రమేష్, జోసఫ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ డీఈవో కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు డీఈవో రోహిణి



**బషీర్బాగ్ వెలుతురు 25 సెప్టెంబర్:**
తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని హైదరాబాద్ డీఈవో రోహిణి అన్నారు. బషీర్ బాగ్ లోని డీఈవో కార్యాలయంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో డీఈవో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ తిరుగుతూ , మహిళ ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు.

## మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మద్యం దుకాణాలలో (వైన్ షాపులలో) కల్లుగీత సొసైటీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే.**

**బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభలో వైన్ షాపులలో (మద్యం దుకాణాలలో) కల్లుగీత సొసైటీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చి ఇప్పుడు మాట తప్పడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు..గౌడ కులస్తులకు మద్యం దుకాణాలలో ప్రస్తుతం 15 శాతం ఉన్న రిజర్వేషన్ ను 25 శాతానికి పెంచుతాం అని స్పష్టంగా హామీ ఇచ్చారని పేర్కొన్నారు.కానీ ఇప్పుడు మద్యం దుకాణాల్లో గౌడ సామాజికవర్గానికి పాత పద్ధతిలోనే 15 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారని ఇది సరికాదని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం గౌడ కులస్తులకు 25 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని అన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి రజక సంఘం కన్వీనర్ మల్లేశ్వరి



**బషీర్బాగ్ వెలుతురు 25 సెప్టెంబర్:**
సెప్టెంబర్ ఉదయం వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నాంపల్లిలో బీజేపీ రజక సెల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే,లక్ష్మణ్ మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ హాజరు కానున్నారు. కావున దయచేసి రజక కులభాంధవులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాను.

## దూల్పేట్ లో గంజాయి పట్టివేత.

**1.532 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు**



**బషీర్బాగ్ వెలుతురు 25 సెప్టెంబర్ :**
ఇద్దరిపై కేసు నమోదు ఒక మహిళ అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు దూల్పేట్ లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ ఏ టీం అంజిరెడ్డి బృందం కలిసి దాడులు నిర్వహించి 14-10-140 గృహంలో 1.532 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రేఖ భాయ్ అనే మహిళను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో జానకి బాయ్ అనే మహిళ పరారీలో ఉన్నట్లు అంజిరెడ్డి తెలిపారు. గంజాయిని మహిళను దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఆయన మాట్లాడారు.

## మృతుడి కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం



**వెలుతురు, కల్వకుర్తి సెప్టెంబర్ 25 :**
కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో కొప్పు సాయిలు ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయాన్ని తర్నికల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆ ర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్..మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు రుక్మొద్దీన్, బిఆర్ఎస్వి అధ్యక్షు డు దారమోని గణేష్, సీనియర్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ దేవయ్య, కృష్ణ, కుమారా, రత్నం వెంకటయ్య, సాయిలు తది తరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**మునుగోడు,సెప్టెంబర్ 25 (వెలుతురు):**
మండలంలోని కొరటికల్ గ్రామ పరిధి జోలంవారి గూడానికి చెందిన శివసత్తు జోల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం వారి మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయ అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందులు సాయిలు,బేరి గురుపాదం,ఐతరాజు పర్వతం,గ్రామ శాఖ అధ్యక్షుడు ఐతగోని శేఖర్,కంబల్ల శేఖర్, దండు యాదయ్య, శిరగమల్ల అంజయ్య, యాదయ్య,శ్రీశైలం,రవి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మునుగోడు,సెప్టెంబర్ 25 (వెలుతురు):**
నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు లో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.గురువారం ఆమె తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తులు, భూములకు సంబంధించిన సమస్యలు,దరఖాస్తుల పరిష్కారం తదితర వివరాలను తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు.వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు,ప్రజల దరఖాస్తులను, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు.పాఠశాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కానందున అక్కడి నుండే ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పాఠశాల నిర్మాణ పనులను మొదలు పెట్టాలని ఆదేశించారు. స్థలానికి సంబంధించిన అడ్వాన్స్ పొజిషన్ వివరాలను ఆర్డీవో ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లే రహదారి,పరిసరాలను పరిశీలించారు.వారి వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తహసిల్దార్ నేలపట్ల నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి,ఆర్ ఐ వంశీ,డి ఐ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా



**మునుగోడు, సెప్టెంబర్ 25 (వెలుతురు) :**
మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని,ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా చైతన్య పాదయాత్రకు గురువారం పిలుపునివ్వడం జరిగింది.కాగా పాదయాత్రను నిర్వహించకుండా పోలీసులు నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించారు. దీనిపై డీవైఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ.. అక్రమ అరెస్ట్ అనేది అధికార పార్టీ నాయకుల చేతకాని తనానికి నిదర్శనమని మండిపడ్డారు. కల్వకుంట నుండి వెలమకన్నె గ్రామానికి మంజూరైన బీటీ రోడ్డును అసంపూర్తిగా వదిలేశారని, దాన్ని తక్షణమే పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాల నుంచి కొండాపురం రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా వివిధ రూపాల్లో పోరాటం నిర్వహించినా అధికారులు, నాయ ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.

## ఇంద్రపాలనగరం గ్రామంలో దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### - బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 25**
ఇంద్రపాలనగరం గ్రామంలో దుర్గా దేవి అమ్మవారును దర్శించుకుని పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ అమ్మవారు దీవెన వలన సుఖ వలనసంతోషాలతో ఉండాలని గ్రామం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య సీనియర్ నాయకులు పగడాల చంద్రయ్య బిజెపి మండల కార్యదర్శి బాత్క నరేష్, తుమ్మల శేఖర్, బోదాసు వెంకటేశం, గర్దా శ్రీకాంత్, భవాని, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### - బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం.



**మునుగోడు, సెప్టెంబర్ 25 (వెలుతురు):**
మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో శిలఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం డిమాండ్ చేశారు. గురువారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎస్సై ఇరుగు రవి కి వినతిపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ఆనాటి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని గత రెండు రోజుల క్రితం దుండగులు ధ్వంసం చేయడం నీచమైన చర్యని మండిపడ్డారు.గ్రామానికి మంచి చేయాలి కానీ ఇలాంటివి చేసి రాక్షసానందం పొందుతున్నారన్నారు.ఎక్కడ కూడా పునరావృతం కాకుండా దుండగులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బేరి గురుపాదం,సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్,పాలగోని సైదులు గౌడ్,బి ఆర్ ఎస్ కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐతగొని శేఖర్,మాజీ ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి,గజ్జెల బాలరాజు,ఐతగోని విజయ్,ఈద శరత్ బాబు,దోటి కరుణాకర్, ఐతరాజు పర్వతాలు,మాజీ గ్రామ శాఖ ఐతగోని మల్లేష్,శిర్గమల్ల అంజయ్య,యువజన నాయకులు ఐతరాజు శ్రీశైలం,రొమ్ముల రవి, ఈటీవీ రవి,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు

### దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిఐ





**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 25**
దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగో రోజు(గురువారం) దుర్గామాత శ్రీ కాత్యాయని దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. మండల కేంద్రంలోని గౌడ్స్ వాడలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మాంద్ర నరేష్ ,నవ్య దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటి సభ్యులు జెల్ల వెంకటేష్, జాల అమరేందర్ రెడ్డి, బందారపు సాయి, చెరుకు ఉపేందర్, కోనూరు స్వామి, వర్కల నితిన్, అబ్దుల్ ఆరిఫ్, తాటిపాముల సాయికుమార్, చెరుకు శివకుమార్, మోటే మహేష్, బొల్లెద్దు వంశీ, రాపోలు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ కేర్ -మనకోసం శ్రమించిన వారికి

# మన సంరక్షణ కార్యక్రమం

### రాచకొండ పోలీస్ కమిషన్ రెడ్డి, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్





**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 25**
రాచకొండ పోలీస్ కమిషనరేట్,రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ తో కలిసి సీనియర్ సిటిజన్స్ కోసం"గోల్డెన్ కేర్ – మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ" అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్ కె ఎస్ సి) సంయుక్తంగా "గోల్డెన్ కేర్ – మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వృద్ధ పౌరులకు సంరక్షణ, రక్షణ మరియు గౌరవం అందించడమే ప్రధాన లక్ష్యం.రాచకొండ పోలీస్ కమిషనర్, శ్రీ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ చైర్మన్(ఆర్ కే ఎస్ సి) మార్గదర్శకత్వంలో, ఈ కార్యక్రమం వృద్ధుల కోసం నియమిత పర్యటనలు, నైతిక సహకారం, సైబర్ భద్రతపై అవగాహన, ఎస్ ఓ సి సెటప్, వైద్య మరియు అత్యవసర సహాయం కోసం ఆసుపత్రులతో అనుబంధాలు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మార్గదర్శనం (వైద్య సహాయం, ఆరోగ్య బీమా) అందించనుంది.అంతేకాక, రాచకొండ పోలీసులు వృద్ధులకు ఆర్థిక మోసాల నివేదనలో సహాయం, శారీరక లేదా మానసిక వేధింపుల కేసుల దర్యాప్తు మరియు జోక్యం, నిర్లక్ష్యం మరియు విడిచిపెట్టే సంఘటనల పరిష్కారం, కోల్పోయిన, వస్తువులు లేదా తప్పిపోయిన, వ్యక్తులను కనుగొనడంలో సహాయం అందిస్తారు. ఈ కార్యక్రమానికి చట్టపరమైన ఆధారాలు కూడా ఉన్నాయి, వీటిలో బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 144 వృద్ధులను పోషించకుండా నిర్లక్ష్యం చేసినవారిపై చర్యలు తీసుకునే విధంగా ఉంటుంది. అలాగే, మెయింటెనెన్స్ యాక్ట్ (సెక్షన్లు 4 & 5) వృద్ధులు తమ పిల్లల నుండి ఆర్థిక సహాయం పొందేలా అవకాశం కల్పిస్తుంది. వృద్ధులు సహాయం కోసం సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ – 14567 లేదా రాచకొండ వాట్సాప్ నంబర్ – 8712662111 ద్వారా సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో భాగముగా ఈ రోజు మన రామన్నపేట మండల పరిధి లో ఉన్న పేదవారైనా బొడ్డుపల్లి సత్తమ్మ, వయస్సు 75 సంవత్సరాలు r/o బోగారం,బొడ్డుపల్లి అంజమ్మ వయస్సు 75 సంవత్సరాలు r/o బోగారం గ్రామం మరియు సిలివేరు రాజమ్మ r/o సిరిపురం గ్రామం లోని సీనియర్ సిటిజన్స్ కు ఓల్డ్ ఏజ్ కిట్స్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో రామన్నపేట ఎస్సై డి.నాగరాజు మరియు మా యొక్క పోలీస్ సిబ్బంది మ.సురేందర్,ఏ ఎస్.ఐ కానిస్టేబుల్ బి.నరసింహ, ఎండి .అజ్మత్ లు పాల్గొనటం జరిగింది.

## రోడ్డు మరమత్తులు చేయాలని రామన్నపేట సిపిఎం పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 25**
సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ మాట్లాడుతూ రామన్నపేట పట్టణం మండల కేంద్రంగా ఉంది. ఇట్టి మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వచ్చు బీటీ రోడ్లు, లింకు రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యి, గుంతల మయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలో మల్లికార్జున రైస్ మిల్ వద్ద, పాత ఎస్బిఐ బ్యాంకు వద్ద, రామన్నపేట పోలీస్ స్టేషన్ వద్ద, కొమ్మాయిగూడెం వెళ్లే రోడ్డు ఇలాంటివి పూర్తిగా ధ్వంసం అయినవని, సిపిఎం పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి కొంతమేరకు మరమ్మతులు చేశామని అన్నారు. అయినా అధికారులు రోడ్ల సమస్య పరిష్కారం చేయడంలో మొండి వైఖరి వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారన్నారు. ఈ దిశలో భాగంగా రేపు అనగా 26 తేదీన ఆర్ అండ్ బి ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, ఆముద ఆంజనేయులు, గంజి అశోక్, కడారి రాములు, వేముల మల్లేశం, బకీరు చిన్నయ్య, యాట విష్ణు, వేముల నిర్మల, బోళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పల్లివాడ పారిశుధ్య కార్మికులకు దసరా కానుక నూతన వస్త్రాలు పంపిని చేసిన మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 25**
పల్లివాడ గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దసరా పండగ సందర్భంగా నూతన వస్త్రాలను మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నాగేష్, సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ దంపతుల సహకారంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి నగేష్ మాట్లాడుతూ నిత్యం గ్రామంలో పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెల్లకట్టలేనివన్నారు.వస్త్రాలను స్వీకరించిన గ్రామ పంచాయతి కార్మికులు కల్లూరి సైదమ్మ-నగేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు మంద నర్సయ్య, బాషాబోయిన మత్యగిరి, దండిగ సైదులు, బట్టు ఇస్తారమ్మ,పావిరాల అలివేలు, మోత్కుర్ పూలమ్మ, బట్టు మీనయ్య సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పావిరాల మత్యగిరి, మాజీ కార్యదర్శి జానపాల లక్ష్మణ్, బైకాని నర్సింహా, గట్టు నర్సింహా, జానపాల రమేష్,బైకాని స్వామి, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా చీరల పంపిణీని మహిళలందరికి ఇవ్వాలి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 25**
మండల కేంద్రం లో సమావేశమైన ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కమిటి సభ్యురాలు ఊట్కూరు శోభ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరికి దసరా కానుకగా చీరల పంపకాన్ని మహిళా సంఘాల సభ్యులకే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రతీ మహిళకు ఈ పథకం అందే విధంగా చూడాలని, దసరా పండగ ప్రతీ ఒక్క మహిళ ఆనందంగా గడుపుకునేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండు చేసారు.ఈ సమావేశంలో మహిళా సమాఖ్య సభ్యులు అల్లపు దుర్గమ్మ జంగమ్మ, లక్ష్మమ్మ ,మంగమ్మ, ఊట్కూరి పార్వతమ్మ, ఊట్కూరి మౌనిక,సునీత, కోడిమల్ల పవిత్ర ,మౌనిక, చందన ,కందుల లీలమ్మ, లక్ష్మీ ,తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**వెలుతురు మునుగోడు సెప్టెంబర్ 25:**
పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రభత్వ హాస్పిటల్ లో మొక్కలు నాటి స్వచ్ఛభా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్.కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి. అసెంబ్లీ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య.కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కర్నాటి లింగయ్య.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు అక్కెనపల్లి సతీష్.పందుల యాదయ్య.మండల పార్టీ ఉపాధ్యక్షులు చొల్లేటి బ్రహ్మ చారి.కొత్త శంకర్.కర్నాటి శేఖర్ గౌడ్. పంతగి గోపాల్.కొండ మల్లేష్.పెర్లమాండ్ల రామ్. ఈదలకంటి మారయ్య.తదితరులు పాల్గొన్నారు

## ఆగివున్న డిసిఎంను ఢీకొన్న బైక్

### - భర్త మృతి..భార్యకు గాయాలు

**జోగులాంబగద్వాల,సెప్టెంబర్25( వెలుతురు):**
జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న డిసిఎంను బైక్ ఢీకొట్టడంతో బైక్‌పై వెళతున్న భర్త మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. మస్తాన్ అనే వ్యక్తి భార్యతో హైదరాబాద్ నుంచి కడపకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మస్తాన్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి నిద్రమత్తు కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొమ్మాయి గూడెం గ్రామంలో శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 25**



మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో 41వ బూత్ అధ్యక్షులు సింగు శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత నేటి యువతకు ఆదర్శ నేత ఏకాత్మత మానవతావాదం సిద్ధాంతకర్త జనసంఘ పూర్వ అధ్యక్షులు పాంచజన్య లక్నో దినపత్రిక సంపాదకులు ప్రతి చిట్టచివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందాలి. అనే ధ్యేయంతో పనిచేసిన మొదటి వ్యక్తి మహనీయులు శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారికి వందనాలు సమర్పించి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య. బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య. మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్. మండలం కార్యదర్శి రేపాక లింగస్వామి. బిజెపి సీనియర్ నాయకులు మోరే రాజయ్య, బెల్లి లింగస్వామి, వీరమల్ల నరసింహ, ఐలాపురం అశోక్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ మచ్చ మహేష్, వీరమల్ల వీరేష్, ఆకిటి వేణు, బోయపల్లి శంకర్, మచ్చ సింహాద్రి, వీరమల్ల గణేష్, డాకోజి నాగరాజు, తీర్పాల మల్లేష్, రేపాక శివకుమార్, తీర్పాల కిరణ్, బెల్లి మృత్యుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తేరటుపల్లి గ్రామం నుండి నామాపురం మీదుగా కొట్టాల వరకు రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తన సొంత ఖర్చులతో తొలగిస్తున్న కంచుకట్ల సంపత్

**గట్టుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 25:**



నల్గొండ జిల్లా గట్టుపల్ మండలం తేరటిపల్లి నామాపురం మీదుగా మర్రిగూడెం మండలం కొట్టాల గ్రామం రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు విపరీతంగా పెరగడంతో బస్సులు మరియు ఇతర వాహనముల ప్రయాణికులకు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదురవడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఇట్టి విషయము మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ దృష్టికి రావడంతో ఈరోజు తన సొంత ఖర్చులతో జెసిపి తో కంప చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టినారు. ఈ యొక్క కార్యక్రమముతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ కంచుకట్ల సంపత్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేతులు మిన్న అనే చందముగా కంచుకట్ల సంపత్ కార్యక్రమాలు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కొనియాడుతున్నారు. మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని ఆదర్శంగా తీసుకొని గ్రామాలలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేయుచున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు బోధన సామాగ్రి మరియు షూ మరియు టై బిల్లను ఇవ్వడమే కాకుండా పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నామాపురం గ్రామమాజీ ఉపసర్పంచి భీమనపల్లి రాములు భీమనపల్లి లింగయ్య నడ్డి శంకర్ గెలగోని జంగయ్య సురిగి వెంకటేష్ ముడిగే పర్వతాలు అంతంపేట గ్రామానికి చెందిన వీరమల్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఎక్కేలి హిందూ ఉత్సవ సమితి భవాని దీక్ష మండలి ఆధ్వర్యంలో, జహీరాబాద్ డీసీఎంస్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన మాత మండపం భక్తులతో కిటకిటలాడింది. నవరాత్రుల నాల్గవ రోజైన గురువారం, అమ్మవారు బాల త్రిపుర సుందరిగా అలంకార ధారణ చేసి భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించగా, చిన్నారులను బాల త్రిపురసుందరిగా పూజించడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పిల్లల కాళ్లు కడిగి, పసుపు రాసి, సంప్రదాయరీతిలో పూజలు జరిపారు. భవాని మాల ధరించిన భక్తులు, నిర్వాహకులు పెద్ద ఎత్తున హాజరై మాత ఆశీస్సులు పొందారు.

## గ్రూప్-1 విజయంతో అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంపికైన దన్నూర్ సాహితి

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TSPSC) నిర్వహించిన గ్రూప్–1 సర్వీస్ పరీక్షలో దత్తగిరి కాలనీ, జహీరాబాద్‌కు చెందిన దన్నూర్ సాహితి ప్రతిభతో ఎంపికై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ పదవిని అందుకున్నారు. ఈ విజయం ద్వారా ఆమె తన కుటుంబానికే కాకుండా సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. సాహితి తండ్రి ధన్నూర్ శ్రీనివాస్ ఓ స్కూల్ టీచర్, తల్లి సంధ్యారాణి గృహిణి. భర్త బి. సతీష్ పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

**విద్యాభ్యాసం జహీరాబాద్ పట్టణంలోని పలు పాఠశాలల్లో సాగించిన సాహితి :**

1వ తరగతి నుండి 4వ తరగతి వరకు విద్యావాహిని పాఠశాలలో, 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు అక్షర స్కూల్‌లో, 10వ తరగతి మాంటిసోరి పబ్లిక్ స్కూల్లో పూర్తి చేశారు. అనంతరం ఇంటర్మీడియట్‌ను డాక్టర్ ఆర్.ఎల్.ఆర్ జూనియర్ కాలేజ్లో, డిగ్రీని తార డిగ్రీ కళాశాల, సంగారెడ్డిలో అభ్యసించారు. పరిమిత వనరులు, సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ, అట్టడుగు స్థాయి నుంచి కష్టపడి అగ్రస్థానానికి ఎదిగిన సాహితి విజయం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. ఆమె విజయం యువతకు ప్రేరణాత్మకమైన ఉదాహరణగా మారిందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## టెక్స్ టైల్ పార్కులో ఉత్పత్తి ధరకే విక్రయాలు

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 25:**

దండు మల్కాపురంలోని టెక్స్ టైల్ పార్కులో విక్రయ కేంద్రం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న చేనేత, జౌళి శాఖ ఏడి అన్నదేవర శ్రీనివాసరావు దండు మల్కాపురం: టెక్స్ టైల్ పార్కులో వస్త్రాలను, దుస్తులను ఉత్పత్తి ధరకే వినియోగదారులకు అమ్మడం అభినందనీయమని చేనేత జౌళి శాఖ ఏడి అన్నదేవర శ్రీనివాసరావు అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని టెక్స్ టైల్ పార్కు సాధారణ సదుపాయాల కేంద్రం (సి. ఎఫ్. సి)లో







విక్రయ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం 50 ఎకరాల విస్తీర్ణంలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇందులో తయారుచేసిన వస్త్రాలు, దుస్తులు, ఫ్యాషన్ ఉత్పత్తులు లాభం లేకుండా ఉత్పత్తి చేసిన ధరకే వినియోగదారులకు అమ్మడానికి ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ పార్కులో స్థలాలు పొందిన వారు తమ యూనిట్లను ప్రారంభించినట్టయితే మరింత మందికి ఇక్కడ ఉపాధి లభిస్తుందని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల మహిళలు ఉపాధి పొందేందుకు ఈ ప్రాంగణంలోనే కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. టి. జి. ఐ. ఐ. సి. డిప్యూటీ జనరల్ మేనేజర్ భవాని మాట్లాడుతూ, టెక్స్ టైల్ పార్కు నిర్వహణ బాధ్యతలను తమ సంస్థకు అప్పగించినట్టయితే తమ నిబంధనలకు అనుగుణంగా దీన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, తెలంగాణ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ కార్యదర్శి ఎం. గోపాలరావు, టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, టీజీ ఐఐసీబి ఐలా సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం. కే. డి. ప్రసాద్,



పరిశ్రమల నిర్వాహకులు కే.కృష్ణమూర్తి, వేణు, రీజీమా, చిట్టిబాబు, శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

### జగన్మాత కు 11 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్

**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 25:**

కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,గంగోత్రి సంఘం అధ్యక్షురాలు తీగల సునీత,మహిళా సోదరిమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్..విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా పదకొండు రోజులకు 11 పట్టు వస్త్రాలు బహుకరించారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్









మాట్లాడుతూ... ఆ దుర్గామాతతల్లి ప్రత్యేక పూజలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలను, యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్ గౌడ్,రాజు,హరీష్, రాజేష్,విజయ్, మధుకర్,సంతోష్, రాజేష్,నరేందర్,సురేష్, అనుదీప్,సురేష్, ప్రభాకర్,రమేష్,సాయి, హరీష్, బాలరాజు సత్యప్రసాద్, మహేష్,యాకన్న,వల్లాల రాజేందర్ గౌడ్,వంగ సురేందర్ గౌడ్,వల్లాల శ్రావణ్ గౌడ్,తీగల మనోజ్ గౌడ్,మెంచు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థ ను ఓ వైపు చక్కదిద్దుతూనే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను కొనసాగిస్తున్నాం

### *గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులను కడుతూనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నాం*

### *రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్య నాయకుల సమావేశంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి*

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 25:**



స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే నిర్వహించేందుకు సన్నాహాలు ఉపందుకున్న నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రక్రియ పై మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో అందుబాటులో వున్న నాయకులతో సమావేశం నిర్వహించారు, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజలకు చేరువైన సన్నబియ్యం పంపిణి, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లాంటి పథకాల గురించి ప్రజల్లోకి పాజిటివ్ గా తీసుకెళ్లాలని సూచించారు... ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నప్పటికి కొన్ని పూర్తిగా నెరవేర్చకపోవడానికి ఉన్న ఇబ్బందులను ప్రజలకు అర్థమయ్యే విదంగా వివరించాలని అన్నారు.. ఓ వైపు ఛిద్రం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని, మరో వైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు... గత పాలకులు చేసిన పాపాలకే ఇపుడు ఇబ్బంది పడుతున్నామని, ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే వ్యవస్థను గాడిలో పెడుతున్న తీరును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు...

ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లో నెలకొన్న ఇబ్బందులు అధిగమించడానికి నిబంధనల సడలింపు పై ప్రభుత్వం తో మాట్లాడి నిజమైన నిరుపేద అర్హులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని అన్నారు.. గ్రామ స్థాయి లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి అనుసరించాల్సిన అంశాల పై కూలంకషంగా చర్చించారు.. ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా శివాలయంలో మొక్కలు నాటిన బిజెపి మున్సిపల్ నాయకులు

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 25:**

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కదారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి సందర్భంగా చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని లక్కారం శివాలయం సమీపంలో 56,57 బూతులలో మొక్కలు నాటి పండిట్ దీన్ దయాల్ జి నివాళులు అర్పించడం జరిగింది.ఆయన భారతీయ జనసంగ్ అధ్యక్షుడు సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు హిందుత్వ పునర్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ జి 1940 లో జాతీయ విధులు అనే అర్థం వచ్చే రాష్ట్ర ధర్మ అనే మాసపత్రికను ప్రారంభించారు . ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీ.గంగిడి మనోహర్ రెడ్డి జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని



శంకరయ్య శాగ చంద్రశేఖర్ రెడ్డి దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్ సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి కట్ట కృష్ణ సీనియర్ నాయకులు, ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి కడవేరు పాండు కదారి ఐలయ్య గుండెబోయిన వేణు అమృతం దశరథ గుర్రం రవీందర్ వంగాల రమాకాంత్ కానుగు కొండల్ ఆకుల శ్రీనివాస్ రెడ్డి అనంతరెడ్డి బి.రాజశేఖర్ బూత్ అధ్యక్షులు కానుగు శేఖర్ గోపనబోయిన నరేష్ కనకాచారి ఇటికాల దామోదర్ రెడ్డి కంచర్ల వెంకట్ రెడ్డి జి వెంకట్ రెడ్డి కానుగు కె.శంకర్ జి .నరేష్ పి.నరేష్ సతీష్ యాదవ్ గణేష్ శివ చరణ్ పాలెం నగేష్ తదితరులు పాల్గొన్నారు



## నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు మెగా పేరెంట్స్ మీటింగ్ కలదు






**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 25 :** నారాయణఖేడ్ పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాలను అనుసరించి, మెగా పేరెంట్స్ మీటింగ్ 26.9.2025 నాడు ఉదయం 10.30 మధ్యాహ్నం 1.00 గంటల వరకు పేరెంట్స్ మీటింగ్ ఉంటుందని, కాలేజ్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్ తెలిపారు. ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు అయిన సంస్కరణలు ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, పంపిణీ మరియు విద్యార్థుల స్పెషల్ రికగ్నిటెషన్, అటెన్ డేన్స్, పోటీ పరీక్షల నిట్, ఎంసెట్ లకు సంబంధించి. ఫెసిక్స్వ్, ఖానావాలా, క్లాట్ ఎగ్జామ్ ల ఆన్లైన్ క్లాస్లు జరుగుచున్నవి. మరియు హెల్ప్ ప్రోగ్రామ్ లో భాగంగా ధ్యానము, మానసిక ఒత్తిడి నివారణ, కళాశాల విద్యార్థి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయి. అదే సమయంలో కళాశాలలకు డిజిటల్ క్లాసెస్ త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిలో భాగంగా తల్లిదండ్రులు విలువైన సూచనలు సలహాలు తీసుకుంటూ, వారి పిల్లల విద్యా ప్రగతిని, అకాడమిక్ పురోగతిని తెలపడంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటుకు తప్పకుండా రావాలని కాలేజీ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్, తోపాటు ఉపాధ్యాయ బృందం, సత్యనారాయణ, విట్టల్, ఓం ప్రకాష్, బసవరాజ్, రమేష్, ఉపాధ్యాయురాలు కవిత, గంగాధర్, జ్ఞానేశ్వర్, మోహన్, హనుమంతు, ఇమ్రాన్, విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా రావాలని తెలపడం జరిగింది.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ...

**- 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఆర్ఎస్ఎస్ పంచ పరివర్తన్ దిశలో ముందు కొనసాగుతుంది.**

**- ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి....**



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 25:** పరమ పూజనీయ డా. కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా



కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు. గురువారం రోజున తిమ్మాపూర్ ఖండ పర్ల పల్లి లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసాగిందన్నారు. భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడానికి , దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ ప్రకృతి విపత్తులు. , అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలుపెట్టిందన్నారు. అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక సమరత, స్వదేశీ , పౌర నియమాలు / బాధ్యత లు అనే అంశాలతో ముందు కొనసాగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ జి బి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు. ,ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి తదితరులు పాల్గొన్నారు

## పేటలో ఘనంగా నిర్వహించిన దీన దయాల్ జయంతి వేడుకలు



**సదాశివపేట వెలుతురు సెప్టెంబర్ 25:**
గురువారం రోజున సదాశివపేట పట్టణ బి. జే. పి. కార్యాలయంలో దీనదయాళ్ ఉపాధ్యాయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయులు గారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. 1937లో మొదట స్వయంసేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారని ఈ సభాముఖంగా తెలియ పరిచారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ పట్టణ బి. జె. పి. పట్టణఅధ్యక్షులు శ్రీనివాస్ ఆర్య, పట్టణ ఉపాధ్యక్షులు కూచని సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి, ఉషన్నగారి శ్రీశైలం, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు జి.శివలింగం, పట్టణ ఉపాధ్యక్షుడు భవాని ప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రాజ్, మున్ను రు నాగరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## "పేదరికాన్ని జయించి ఎంబిబిఎస్ సీటు సాధించిన జహీరాబాద్ యువకుడు!"

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుంచి వచ్చినప్పటికీ,




పట్టుదలతో చదువును ఆరాధనగా మలుచుకుని, జహీరాబాద్‌కు చెందిన మాస్టర్ ఎమ్.డి. ఉబేద్ MBBS సీటు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. అతను నాగర్ కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ సీటు పొందాడు. ఉబేద్, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హెూతి (బి) గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎమ్.డి. ఇబ్రాహీం కుమారుడు. అతను తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ (TMREIS) నిర్వహణలో నడిచే అల్గోల్ బాయ్స్-1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (COE), జహీరాబాద్ లో ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించాడు. NEET-2025 పరీక్షలో 465 మార్కులు, ఆల్ ఇండియా ర్యాంక్ 98304 సాధించి, మొదటి



దశ కౌన్సెలింగ్ లో ప్రభుత్వ వైద్య కళాశాలలో స్థానం సంపాదించాడు. ఈ సందర్భంగా COE ప్రిన్సిపాల్స్ కె.ఎస్. జమీల్, జే. రాములు ఒక ప్రకటనలో, TMREIS విద్యార్థులు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ దిశానిర్దేశంలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు.

**ఉబేద్ తండ్రి ఎమ్.డి. ఇబ్రాహీం. హెూతి (బి) గ్రామం, జహీరాబాద్ మండలం:**

"మా కొడుకు నాగర్ కర్నూల్ లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో MBBS సీటు పొందినందుకు ఈ క్షణం నాకు చాలా సంతోషంగా ఉంది, మా కొడుకు విజయానికి నిరంతర మద్దతు మరియు ప్రేరణ ఇచ్చినందుకు TMREIS సిబ్బంది మరియు గౌరవ కార్యదర్శి బి. షఫియుల్లా సర్ గారికి, సిబ్బంది అందరికీ మేము చాలా చాల కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము"

**ఎమ్.డి. ఉబేద్, నీట్. హాల్ టికెట్.నెం. 4202103226, ఆల్ ఇండియా ర్యాంక్: 98304, నీట్ మార్కులు: 465:**

"పేద కుటుంబం నుంచి వచ్చినా, నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, టీచర్ల మార్గదర్శకత్వంతోనే ఈ విజయం సాధ్యమైంది. భవిష్యత్తులో కార్డియాలజిస్ట్ డాక్టర్‌గా సమాజానికి సేవ చేయాలనుకుంటున్నాను." తన విజయానికి సహకరించిన TMREIS సిబ్బందికి, ముఖ్యంగా కార్యదర్శి బి. షఫియుల్లా సర్ కు ఉబేద్ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఇతని ప్రయాణం, పట్టుదల, కృషి ఇతర పేద విద్యార్థులకు ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తోంది.

## స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయండి.. దేశాభివృద్ధికి పాటుపడండి..

**- ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**

**- స్వరాజ్ ట్రాక్టర్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి**

**- జీఎస్టీ సంస్కరణలతో ఒక్కో ట్రాక్టర్ పై రూ.40 నుండి 80 వేలదాకా ఆదా అవుతోందని రైతుల సంతోషం**

**- జీఎస్టీతో సేల్స్ బాగా పెరిగాయంటున్న డీలర్స్ అసోసియేషన్**



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 25:**
స్వదేశీ వస్తువులనే వాడాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మన



దేశంలో తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా స్థానిక కంపెనీలు, చిన్నతరహా వ్యాపారాలు బలపడతాయని, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, డబ్బు దేశంలోనే చలామణి అవుతుందని పేర్కొన్నారు. స్వయం సమృద్ధి చెందిన దేశంగా (ఆత్మ నిర్భర భారత్) అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు. జీఎస్టీ సంస్కరణల ఫలితంగా 'స్వరాజ్ సంస్థ' ట్రాక్టర్ ధర రూ.40 వేల నుండి రూ.80 వేల వరకు తగ్గిన నేపథ్యంలో పలువురు రైతులు వాటిని కొనుగోలు చేశారు. స్వరాజ్ ట్రాక్టర్స్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఆయా ట్రాక్టర్లను కేంద్ర మంత్రి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఆయా రైతులతో, డీలర్స్ తో మాట్లాడి ఒక్కో ట్రాక్టర్ పై ఎంత ధర తగ్గిందని ఆరా తీశారు. జీఎస్టీ సంస్కరణలవల్ల తాను కొన్న ట్రాక్టర్ ధర రూ.10 లక్షల 50 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 9 లక్షల 80 వేలకే వచ్చిందని తద్వారా రూ.70 వేలు ఆదా అయ్యాయని మక్కపల్లికి చెందిన రైతు అఖిల్ చెప్పారు. మానకొండూరు మండలం లింగాపూర్ కు చెందిన అనిల్ కుమార్ అనే రైతు మాట్లాడుతూ జీఎస్టీ వల్ల తనకు రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. నుస్తులాపూర్ కు చెందిన వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ తాను ట్రాక్టర్ కొనడంవల్ల రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. స్వరాజ్ ట్రాక్టర్ డీలర్ వెంకట్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో స్వరాజ్ కు చెందిన వివిధ రకాల ట్రాక్టర్లు ఒక్కో దానిపై సగటున రూ.40 నుండి రూ.80 వేలదాకా తగ్గింపు జరిగిందన్నారు. తద్వారా ట్రాక్టర్స్ సేల్స్ బాగా పెరిగాయని, రైతులు కూడా చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారంతా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జీఎస్టీవల్ల కలుగుతున్న ప్రయోజనాలను మీ చుట్టుపక్కలనున్న వారందరికీ వివరించాలని వారిని కోరారు.

## అంగన్వాడీ టీచర్లకు , హెల్పర్లకు యూనిఫాం పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
హుస్నాబాద్ మార్కెట్ యార్డు లో అంగన్వాడీ టీచర్లకు , హెల్పర్లకు యూనిఫాం పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి ,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలకు బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు ప్రభుత్వం పక్షాన అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నాం తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడీ టీచర్ల ది కీలక పాత్ర.. కరీంనగర్ లో మా ఇంట్లో ఐసిడిఎస్ కేంద్రం ఉండేది..అంగన్వాడీ లో ఎలా పని చేస్తాయో నాకు బాగా తెలుసు మీకు ప్రభుత్వం ఇచ్చిన బాధ్యత ను విఫలం కాకుండా సరైన విధంగా వ్యవహరిస్తే ఆ తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మను ఇస్తుంది గుడ్లు ,పౌష్టిక ఆహారం, మందులు సమయానికి ఇస్తే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు బిడ్డ ఆరు సంవత్సరాల వరకు ఏమి



తినపెట్టాలి..ఏం చేయాలి అనేది మీ దగ్గర క్యాలండర్ ఉంది పిల్లలో రోగనిరోధక శక్తి పెంపొందించాలి గర్భిణి నీ గుర్తించి వారికి ఎప్పటికప్పుడు చేయాల్సిన కార్యక్రమాలు చేస్తూ బాధ్యతగా వ్యవహరించాలి నేను మంత్రిగా మీ సమస్యల పై ముఖ్యమంత్రి



దృష్టికి తీసుకుపోతా.. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యవంతమైన మహిళలకు మంచి జీవితాన్ని అందించేలా పని చేయాలి బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో ఉన్న అధికారులు మీరు అందరూ బాగా పని చేయాలి ప్లాస్టిక్ ను నిషేధించి స్టీల్ వాడేలా స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం..

## అంగన్వాడి కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**నేటి నుంచి ఎనిమిది రోజులపాటు సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ**

**ఈనెల 27 నుంచి వచ్చే నెల నాలుగు వరకు అంగన్వాడీలకు దసరా సెలవులు**

**అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల విజ్ఞప్తి మేరకు దసరా సెలవులు మంజూరు చేయాలని అధికారులకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:**
టేక్ హెూమ్ రేషన్ విధానంలో లబ్ధిదారులకు పోషకాహారాన్ని అందజేయాలని ఆదేశాలు అంగన్వాడిల చరిత్రలో మొట్టమొదటిసారిగా అంగన్వాడీలకు దసరా సెలవులు ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే దసరా, బతుకమ్మ పండగలు జరుపుకునే విధంగా దసరా సెలవులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేసిన ఐఎన్టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి అన్నపూర్ణ, ఇతర ప్రతినిధులు వారి విజ్ఞప్తి మేరకు 8 రోజుల పాటు అంగన్వాడీలకు సెలవులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం తమకు సెలవులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు

# దళిత మేధావుల ఉపాధి పథకం లో శ్రీధర్ బాబు..



హైదరాబాద్ వెలుతురు 24 సెప్టెంబర్:

మార్పు తీసుకురావడానికి నిరంతరం కష్ట పడుతున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో ఎస్సీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో జరిగిన దళిత మేధావుల, మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ అభినందన సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని డా బిఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండు రమేష్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం 2 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలుం చేపట్టామని తెలిపారు. ఇంకా రానున్న మూడు సంవత్సరాలల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఎస్సి వర్గీకరణ చేసిన మొట్ట మొదటి ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఆలోచన ఆచరణలో పెట్టేందుకు న్యాయ పరమైన ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనేక మంది కార్యకర్తలు నాయకులు ఏ పదవి ఆశించకుండా ఇంకా నాతోనే ప్రయాణం చేద్దామని గుర్తించిన వారు చాలామంది ఉన్నారని తెలిపారు. మాకు కూడా పదవి రావాలనే ఒక మంచి ఉద్దేశంతోనున్నారని నాతో పాటు మరి మా ప్రియతమా ఈనెల రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు సంబంధించిన అధ్యక్షులని ఏదో విధంగా కూడాపార్టీ కోసం పనిచేసిన వారికి ఎప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా సేవలు అందిస్తూ పార్టీని నిలబెట్టారని తెలిపారు. 3 వేల కోట్ల భారం పడుతున్నా సంపన్నులు తినే సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సులో ప్రయాణం చేసే హక్కు కల్పించామని, దానిపై అసత్య ప్రచారం చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ,సన్న బియ్యానికి బోనస్ నిస్తున్నామని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మొద్దని సూచించారు. బైపాస్ సాదించినందుకు, పంట కాలువల నిర్మాణానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే ను అభినందించారు. సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్ ఇచ్చామని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని 3 సంవత్సరాలలో రానున్న ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. అంబేడ్కర్, ఎస్టీ కమ్యూనిటి హాలు, డా బిఆర్ అంబెడ్కర్, పూలే కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భూపాలపల్లి. పట్టణం సుందరీకరణకు ప్రణాళికా బద్ధం గా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోరాటాల్లో ముందుకు నడిచిన వ్యక్తి దండు రమేష్ అని తెలిపారు. పదింతలు ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని తెలిపారు.

# పండుగ పూట పస్తులుంచుతున్నారు



కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 25:

తమకు రేషన్ కమిషన్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని, తద్వారా పండుగ పూట కూడా పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేషన్ డీలర్ల సంఘం నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట వాపోయారు. గురువారం రోజున కరీంనగర్ లో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు తమ సమస్యలను వివరిస్తూ తమ గోడును వెళ్లబోసుకున్నారు. డీలర్ల కు కమిషన్ డబ్బులు ఇవ్వడం లేదని, ఇంకా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. సాధ్యమైనంతవరకు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆ సంఘ ప్రతినిధులకు బండి సంజయ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రేషన్ డీలర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. పండుగ పూట రేషన్ డీలర్లను ఎందుకు గోసపెడుతున్నారని, కమిషన్ డబ్బులు ఇవ్వకుండా వారిని పస్తులు ఉంచడం సరికాదన్నారు. రేషన్ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనలు పంపకపోయినా కేంద్ర ప్రభుత్వం అడ్వాన్సుగా 2025-26 సంవత్సరానికి గానూ మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.11.70 కోట్లు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 17న జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ అంశం ప్రస్తావనకు వచ్చిందని, అప్పుడు మ్యాచింగ్ గ్రాంట్ కు ఒప్పుకొని ఇప్పుడు కేంద్రంపై ఎందుకు నెపం పెట్టడం సరికాదని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ అందించాలని, రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని, వెంటనే డీలర్లకు కమిషన్ డబ్బులు ఇవ్వాలని కోరారు.

# దసరా పండుగ వేళ

**- ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ప్రభుత్వం**

హైదరాబాద్, సెప్టెంబర్25( వెలుతురు):

దసరా నవరాత్రుల వేళ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఉద్యోగులకు దసరా కానుక ప్రకటించింది. అందులో భాగంగా రాష్ట్రంలో భూ భారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్‌కు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో 708 మంది ఎఫ్‌టీఎస్‌లను టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ యా ఉద్యోగుల జీతాలు పెంచుతూ గురువారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొనగాల మహేష్ స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# వర్షపు నీటి సంరక్షణలో దేశానికి దారి చూపుతున్న తెలంగాణ

- **జల సంచాయ్ జన భాగీదారీ 1.0" ర్యాంకింగ్స్‌లో తెలంగాణకు అగ్రస్థానం**
- **తెలంగాణకు "ఉత్తమ రాష్ట్ర అవార్డు**
- **పనుల జాతర, ఉపాధి హామీ పనుల్లో వర్షపు నీటి సంరక్షణకు అధిక ప్రధాన్యత**
- **ఫలితంగా తొలి స్థానంలో తెలంగాణ**
- **దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలవడం పట్ల మంత్రి సీతక్క హర్షం**
- **అధికారులను అభినందించిన మంత్రి**



హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 25:

వర్షపు నీటి సంరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన "జల సంచాయ్ జన భాగీదారీ 1.0 ర్యాంకుల" ప్రకారం, దేశవ్యాప్తంగా వర్షపు నీటి సంరక్షణ పనుల్లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానాన్ని సాధించింది. చత్తీస్‌గఢ్, రాజస్థాన్ వరుసగా రెండవ, మూడవ స్థానాల్లో నిలిచాయి. 2024-25 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 5,20,362 వర్షపు నీటి సంరక్షణ పనులు చేపట్టిన తెలంగాణ, ఈ రంగంలో దేశంలోనే అత్యధిక పనులు నిర్వహించిన రాష్ట్రంగా నిలిచింది. చెక్‌డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు, సోక్ పిట్స్ , రూఫ్‌టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ , బోర్‌వెల్ రీఛార్జ్, చెక్ డ్యామ్స్, సబ్-సర్ఫేస్ డైక్స్ , ఫార్మ్ పొండ్స్ , పర్కొలేషన్ ట్యాంకులు వంటి అనేక పనులను చేపట్టి విజయవంతంగా పూర్తిచేసింది. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి పెద్ద రాష్ట్రాలు సైతం చేయలేకపోయిన పనులను ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ రాష్ట్రం చేసి చూయించింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, వివిధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తుల సహకారంతో చేపట్టిన ఈ ఉద్యమానికి ముఖ్యమంత్రి మార్గనిర్దేశనం, మంత్రి సీతక్క ప్రత్యేక పర్యవేక్షణ ప్రధాన బలంగా నిలిచాయి. ప్రజా ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర, ఉపాధి హామీ పనుల్లోనూ నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో జల సంచాయ్ జన భాగీదారీ 1.0" ర్యాంకింగ్స్‌లో తెలంగాణకు అగ్రస్థానం దక్కింది. జల సంచాయ్ జన భాగీదారీ 1.0 లో దేశ వ్యాప్తంగా 67 జిల్లాలు ఎంపికవ్వగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన 8 జిల్లాలకు ప్రత్యేక గుర్తింపు లభించింది. రూ. 2 కోట్ల క్యాష్ రివార్డు విభాగంలో ఎంపికైన మూడు జిల్లాలు, రూ. కోటి రివార్డులో ఎంపికైన మూడు జిల్లాలు, రూ. 25 లక్షల రివార్డు విభాగంలో ఎంపికైనప 13 జిల్లాల్లో 2 జిల్లాలు తెలంగాణ కు చెందినవే కావడం విశేషం. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల – ఒక్కో జిల్లాకు రూ. 2 కోట్లు వరంగల్, నిర్మల్, జనగాం – ఒక్కో జిల్లాకు రూ. 1 కోటి భద్రాద్రి, మహబూబ్‌నగర్ – ఒక్కో జిల్లాకు రూ. 25 లక్షలు క్యాష్ రివార్డును కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. వర్షపు నీటి సంరక్షణలో దేశంలోనే తొలి స్థానం సాధించి, దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలవడం పట్ల పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించడంలో కీలక పాత్ర పోషించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, డైరెక్టర్ జీ. సృజన, జిల్లా కలెక్టర్లు, శాఖ అధికారులను అభినందించారు. భూగర్భ జలాల పెంపుదల, వర్షపు నీటి సమర్థ వినియోగం, ప్రజల భాగస్వామ్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో సాగిన ఈ ఉద్యమం, దేశానికి తెలంగాణ ఇచ్చిన మరో గొప్ప సందేశం గా నిలుస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రానున్న సంవత్సరాలలో నేచురల్ ఫార్మింగ్ కు తెలంగాణ లో అధిక ప్రాధాన్యం

- **నేచురల్ ఫార్మింగ్ ద్వారా రైతులకు నికరాదాయం పెంచుదాం**
- **ఆరోగ్య తెలంగాణకు ఆరంభం పలుకుదాం**
- **నేచురల్ ఫార్మింగ్ లో సాగు చేసిన పంటలు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనే సామర్థ్యం ఎక్కువ. అంతేకాక చీదపీడలు గణనీయముగా తగ్గే అవకాశం ..**
- **సెక్రటేరియట్ లో ఆ రంగంలో పని చేస్తున్న APCNF ప్రతినిధులతో సమావేశమైన మంత్రివర్యులు**
- **ఈ సందర్భముగా APCNF అనుభవాలను మంత్రివర్యులకు వివరించిన ప్రతినిధులు**
- **కేంద్ర ప్రభుత్వ సహకారములో 42 కోట్లతో 489 క్లస్టర్లలో నేచురల్ ఫార్మింగ్**





హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించే విదంగా ప్రణాళికను రూపొందిస్తున్నామని మంత్రి వర్యులు తెలిపారు. గురువారం రోజున సెక్రటేరియట్ లో APCNF ప్రతినిధులు శ్రీ విజయ కుమార్, Rtd.I.A.S. మరియు ఇతరులు వారు పక్క రాష్ట్రాలలో , వివిద దేశాలలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధనాలను మరియు వారి అనుభవాలు ప్రకృతి వ్యవసాయం ఆదరించి అధిక ఆదాయం పొందుతున్న రైతుల విజయ గాథలు, ప్రకృతి వ్యవసాయంలో మెరుగైన నెల ఆరోగ్యం మరియు ఆరోగ్యకర ఉత్పత్తులను మంత్రి గారికి వివరించి తాము తెలంగాణ ప్రభుత్వంలో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేసారు. సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ కార్యదర్శి రఘునందన్, వ్యవసాయ శాఖా సంచాలకులు డా గోపి ఈ సంవత్సరం నుండి ఆరంభించిన ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రగతిని వివరించి ఇప్పటికే రాష్ట్రంలో 489 క్లస్టర్లు ఏర్పాటు చేసి 61,125 రైతులను ఎంపిక చేసినట్లు (50 హెక్టార్లు ప్రతి క్లస్టర్లు), దీనికి గాను కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం 42.07 కోట్లు కేటాయించిందని రిసోర్స్ పర్సన్ లకు వాలంతరి ఆధ్వర్యంలో శిక్షణను పూర్తి చేశామని తెలియచేసారు. APCNF ప్రతినిధులు సూచించిన విధంగా ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్తామని తెలియజేసారు. పిమ్మట గౌరవ మంత్రి వర్యులు మాట్లాడుతూ ఇప్పటిదాకా రైతులలో ప్రకృతి వ్యవసాయంలో దిగుబడులు తగ్గుతాయని ఒక అపోహ ఉందని, కానీ APCNF ప్రతినిధుల అనుభవాలు మరియు నా అనుభవం, తోటి రైతుల అనుభవాలు ఇది తప్పని నిరూపించాయని, రైతుల నికరాదాయం, మొదటి సంవత్సరం నుండి పెరగడం ఆరంభమైందని తెలియజేసారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకర ఉత్పత్తులు తీసి మార్కెటింగ్ అవకాశాలను పెంచుకొని అవకాశం కలదని వర్ధధర ప్రాంతాలలో కూడా 3 పంటలు తీసే అవకాశం కలదని, అలాగే కలుపు, చీడపీడల సమస్య కూడా గణనీయంగా తాగించవచ్చని తెలిపారు. ప్రస్తుత కర్తవ్యం నెల ఆరోగ్యాన్ని కాపాడడం తద్వారా మానవాళి ఆరోగ్యం కాపాడమే కాకుండా రైతుకు నికర ఆదాయం పెంచడమని, ఇది ఒక్క ప్రకృతి వ్యవసాయంలోని సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు

# గిరిజన-బంజారా భవనాలకు రూ.16.50 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

## తెలంగాణలో గిరిజనులు, బంజారా వర్గాలు, సామాజిక - సాంస్కృతిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

మొత్తం రూ.16.50 కోట్లు వ్యయంతో 6 కొత్త గిరిజన/బంజారా భవనాల నిర్మాణం, అలాగే ఇప్పటికే ఉన్న 9 భవనాలకు అదనపు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు - ఆమోదం.

పనుల వివరాలు :

అదనపు సౌకర్యాలు (9 భవనాలు -రూ.6.50 కోట్లు)

అసెంబ్లీ నియోజకవర్గం జిల్లాలా వారిగా..

1. ఖానాపూర్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ రూ.50.00 లక్షలు
2. నిర్మల్ జిల్లా నిర్మల్ రూ.50.00 లక్షలు
3. అచ్చంపేట మన్ననూరు నాగర్‌కర్నూల్ జిల్లా రూ.50.00 లక్షలు
4. దేవరకొండ నల్గొండ జిల్లా రూ.50.00 లక్షలు
5. కరీంనగర్ కరీంనగర్ జిల్లా రూ.50.00 లక్షలు
6. హుజూర్‌నగర్ సూర్యాపేట జిల్లా రూ.50.00 లక్షలు.
7. వికారాబాద్ ..జిల్లా వికారాబాద్ రూ. 59.00 లక్షలు
8. సిరిసిల్ల (పెద్దూరు) రాజన్న సిరిసిల్ల జిల్లా రూ.100.00 లక్షలు
9. కుత్బుల్లాపూర్ బాచుపల్లి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా రూ.200.00 లక్షలు
10. మంచిర్యాల. జిల్లా మంచిర్యాల రూ.200.00 లక్షలు
11. నారాయణఖేడ్ సంగారెడ్డి జిల్లా రూ.200.00 లక్షలు
12. మహబూబాబాద్ (కేసముద్రం) మహాముబాబాద్ జిల్లా రూ.200.00 లక్షలు
13. ఖమ్మం (కూసుమంచి) ఖమ్మం జిల్లా రూ.100.00 లక్షలు
14. ఖమ్మం తిరుమలయపాలెం ఖమ్మం జిల్లా రూ.100.00 లక్షలు
15. ఖమ్మం రూరల్ ఖమ్మం జిల్లా రూ.200.00

**మొత్తం వ్యయం : రూ.1650.00 లక్షలు**

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ "గిరిజన-బంజారా సమాజాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధిక ప్రాధాన్యం. ఇందిరమ్మ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గిరిజనులకు రిజర్వేషన్లు.. వారి జీవిత ప్రమాణాల మెరుగుదలకు అనేక కార్యక్రమాలు చేపట్టాం అదే దిశగా సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో ముందుకు వెళ్తున్నారు" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. "కొత్తగా 6 గిరిజన-బంజారా భవనాలు, 9 భవనాలకు అదనపు సౌకర్యాలు కల్పించడం ద్వారా ఈ సామాజిక వర్గాలకు ఆత్మగౌరవం, సంఘీభావం, సాంస్కృతిక వేదికలు ఒక వేదికగా కాకుండా ప్రతీకలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి గిరిజన-బంజారా సమాజాల తరపున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు ఏటూరు నాగారం, ఉట్నూరు ఐటీడీఏ భవనాల నిర్మాణానికి రూ.30 కోట్లు - కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏటూరు నాగారం, ఉట్నూరు ఐటీడీఏ నూతన భవనాల నిర్మాణానికి చెరో రూ.15 కోట్లు, మొత్తం రూ.30 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ "గిరిజనుల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వాము అంకితభావంతో పనిచేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో గిరిజన సంక్షేమ రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్నాం" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. "ఉట్నూరు, ఏటూరు నాగారం



ఐటీడీఏ భవనాలు శిథిలావస్థలో ఉండటంతో, పంచాయతీరాజ్ శాఖ మంత్రి డా. సీతక్క చేసిన విజ్ఞప్తి మేరకు నేను వ్యక్తిగతంగా సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరులో ప్రత్యేక చొరవ తీసుకున్నాను. ఆ కృషి ఫలితంగా గిరిజన సమాజానికి ఎంతో అవసరమైన నూతన భవనాలకు నిధులు కేటాయించబడ్డాయి" అని మంత్రి అడ్లూరి తెలిపారు . "ఈ కొత్త భవనాలు గిరిజనుల సాంస్కృతిక, విద్యా, పరిపాలనా కార్యకలాపాలకు కేంద్రాలుగా నిలిచి వారి సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని" పేర్కొన్నారు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గిరిజన సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా గిరిజనుల సమస్యలను సకాలంలో పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న అంకితభావం మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకకాలంలో ముందుకు తీసుకెళ్తున్నదని స్పష్టమవుతోందనీ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.

# తెలంగాణలో మా ప్రభుత్వం, నేను విద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం...

**మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, 27 శాతం ఎస్సీ, ఎస్టీలకు, మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం...**

**దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచింది.**





చెన్నై వెలుతురు సెప్టెంబర్ 25: చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో విద్యలో ముందంజలో తమిళనాడు కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు సంతోషం.. అన్నాదొరై, కరుణానిధి, కామరాజ్ నాడార్ వంటి గొప్ప యోధుల జన్మస్థలం తమిళనాడు.... కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న స్టాలిన్, ఉదయనిధిలను అభినందిస్తున్నా... ఇందిరాగాంధీ కామరాజ్ ప్లాన్‌ను అనుసరించారు.. కామరాజ్ తమిళనాడులో తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం అనుసరిస్తోంది... ఈ కార్యక్రమం తమిళనాడు యువతకు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉంటుంది. తమిళనాడు అవలంభిస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం హృదయాన్ని తాకింది... బ్రేక్‌ఫాస్ట్‌తో పేద విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుంది... తెలంగాణలోనూ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తాం.... నాన్ ముదలవన్ (స్కిల్ డెవలప్‌మెంట్) రూ.10 వేల ఉపకార వేతనం ప్రభుత్వ కళాశాలలకు వెళ్లే బాలురు, బాలికలకు ఇచ్చే ఈ స్కీమ్‌లు ఉండడం అదృష్టం... తమిళనాడు పేదలకు అండగా మంచి సీఎం స్టాలిన్ ఉన్నారు... ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకపరమైన బలమైన సంబంధం ఉంది. 1991 సరళీకరణ తర్వాత సరళీకృత ఆర్థిక విధానాలతో తమిళనాడులో మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగం అభివృద్ధి చెందింది. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలు అభివృద్ధి చెందాయి. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు-తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయి... మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం... మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, 27 శాతం ఎస్సీ, ఎస్టీలకు, మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం... భారతీయులంతా తమిళనాడు విద్యా విధానంతో స్ఫూర్తి పొందారు.... దేశంలో మొట్టమొదటగా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించింది తమిళనాడు రాష్ట్రమే. తమిళనాడు అమలు చేస్తున్న విద్యా విధానం మాకు ప్రేరణ కలిగించింది. దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచింది. తెలంగాణలో మా ప్రభుత్వం, నేను విద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం... విద్యా శాఖను నా దగ్గరే ఉంచుకున్నా... మా రాష్ట్రంలో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించాం. తెలంగాణ నుంచి ప్రతి ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు... నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం... పీపీపీ విధానంలో ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.. దానికి ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రను నియమించాం. కార్పొరేట్ సంస్థల అధిపతులను డైరెక్టర్లుగా నియమించాం... మేం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. ఇక్కడ అనేక మంది క్రికెట్, టెన్నిస్, ఇతర క్రీడాకారులు ఉన్నారు... మనకు 140 కోట్ల మంది ప్రజలు ఉన్నా ఒలింపిక్స్‌లో మనకు ఒక్క గోల్డ్ మెడల్ రాలేదు... 4-5 కోట్ల జనాభా లేని దక్షిణ కొరియాకు 32 గోల్డ్ మెడల్స్ వచ్చాయి... 30 ఎకరాలు ఉన్న దక్షిణ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వాళ్లకే 16 గోల్డ్ మెడల్స్ దక్కాయి... ఒక క్రీడాకారిణికే మూడు ఒలింపిక్ గోల్డ్ మెడల్స్ వచ్చాయి.. మరి మన విజయ గాథ ఎక్కడ ఉంది... 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో మనం ఎక్కడ ఉన్నాం... ఒక్క గోల్డ్ మెడల్ లేదు.... 56 అంగుళాల ఛాతితో ఏం ప్రయోజనం అందుకే నేను యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించాం... అందులో సంజయ్ గోయెంకా, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, ఉపాసన కొణిదెల వంటి క్రీడాకారులు, కార్పొరేట్ వాళ్లను తీసుకున్నాం... స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నాం.... తమిళనాడు-తెలంగాణ మధ్య సాంస్కృతిక, స్నేహ సంబంధాలు కొనసాగాలని కోరుకుంటున్నా... తమిళ విద్యార్థులు, కోచ్‌లకు స్పోర్ట్స్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పిస్తాం... ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించే బాధ్యత తెలంగాణ-తమిళనాడు తీసుకుంటాయి... మోదీ, అమిత్ షాతో అది సాధ్యం కాదు... గతంలో SC, ST, OBC, మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలు ఉండేవి. మేం వారంతా వేర్వేరని అనుకోవడం లేదు... వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. SC, ST, OBC, మైనారిటీ విద్యార్థులంతా ఒకే చోట ఉంటారు.. చదువుకుంటారు.. ప్రతి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మిస్తున్నాం... 1956లో ప్రారంభించిన ఐటీఐల్లో ఇప్పటికీ అదే సిలబస్ కొనసాగిస్తున్నారు... ఇప్పటికీ డీజిల్ మెకానిక్, ఫ్లంబర్ ట్రైనింగ్ ఇస్తున్నారు.. అక్కడ శిక్షణ తీసుకున్న వారికి ఉపాధి లభించడం లేదు.. టాటా కంపెనీ భాగస్వామ్యంతో తెలంగాణలో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ATC) అప్‌గ్రేడ్ చేస్తున్నాం... ఇటీవలే మేం నూతన విద్యా విధానం తీసుకువచ్చాం... అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి నర్సరీ ప్రారంభిస్తున్నాం... తమిళనాడులో మాదిరే తెలంగాణలో కూడా అనేక ఉన్నత విద్యా సంస్థలున్నాయి... తమిళనాడు.. తెలంగాణ దేశానికి రోడ్‌మ్యాప్ ఇవ్వనున్నాయి.. నాలెడ్జ్ హబ్ కానున్నాయి... తమిళనాడు మాదిరే తెలంగాణ కూడా విద్యపై చేసే వ్యయాన్ని భవిష్యత్ తరాలపై పెట్టుబడిగా భావిస్తుంది.. కేవలం విద్య మాత్రమే దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధనకు మార్గమని భావిస్తున్నాం. మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన సోదరుడు తిరు స్టాలిన్ గారికి, తమిళనాడు ప్రజలందరికీ అభినందనలు తెలియజేస్తున్నా.. విద్యను విప్లవంగా మేం భావిస్తున్నాం...


# మెగా డీఎస్సీని సాధించి చూపాం



మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 150 రోజుల్లోనే డీఎస్సీ పూర్తి చేసిన.. విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను అభినందించారు. ఈ రాష్ట్రంలో పేదరికంలేని సమాజం రావాలి.. అది విద్య ద్వారానే సాధ్యమవుతుంది. అందులో టీచర్లదే కీలక పాత్ర. పిల్లల భవిష్యత్తు మార్చేవారైన టీచర్లను ఎక్కువగా గౌరవిస్తాను. నేను రాజకీయాల్లోకి రావడానికి ఎకనమిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణ ప్రోత్సహించారు. యూనివర్సిటీ క్యాంపస్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ- చేశా. ఎమ్మెల్యేగా ఎన్నికైనరోజే మంత్రి అయ్యాను. మనల్ని ప్రోత్సహించే వారుంటే ఆకాశమే హద్దుగా ఉంటుంది. పిల్లల్లో నైపుణ్యాలను ఉపాధ్యాయులే గుర్తించాలి. ప్రపంచ మార్పుల మేరకు ఏపీ యువత విద్య అభ్యసించాలి. పిల్లల మనోభావాల మేరకు చెబితే మంచి ఫలితాలు వస్తాయని చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు డీఎస్సీలో టీ-చర్లుగా ఎంపి-కై-న 15,941 అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. కొద్దిసేపు టీచర్లతో ముచ్చటించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అనంతరం సభను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిరుద్యోగులకు శుభవార్త చెప్పారు. ఏపీలో చేతకాని పక్షం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. మంచి చేయడు.. మంచి జరుగుతుంటే ఓర్వలేదని ఆరోపించారు. గతంలో పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గుర్తు చేశారు. కానీ టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యావ్యవస్థ నాశనం అయ్యిందని చంద్రబాబు మండిపడ్డారు. తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానని చంద్రబాబు తెలిపారు. టీ-చర్లుగా నియామక పత్రాలు తీసుకున్న వారిని అభినందించారు. అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టి.. టీ-చర్ల పోస్టింగ్ ఇచ్చామన్నారు. బాబు ష్యూరిటీ-.. జాబ్ గ్యారెంటీ- అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. రూ. 10 లక్షల కోట్లు- పెట్టు-బడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. వాటి ద్వారా నిరుద్యోగులకు 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టి, 1,96,619 ఉద్యోగాలిచ్చామన్నారు. ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుంది.. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలని ఆయన సూచించారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారని మండిపడ్డారు. అన్ని ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించిన లోకేష్ టీ-ంను చంద్రబాబు అభినందించారు. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు.. ధరలు తగ్గించారని పేర్కొన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం.. సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని వివరించారు. పేరెంట్ టీ-చర్ల మీటింగులు నిర్వహిస్తున్నామని చెప్పారు. మన బడి-మన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నట్లు- చెప్పుకొచ్చారు. టీ-చర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా బదిలీలు పూర్తి చేశామని ధీమా వ్యక్తం చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామన్నారు.నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు.. ఇది వినూత్నంగా ఉందని చంద్రబాబు తెలిపారు. ఈసారి స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు-, పుస్తకాలు ఇచ్చామని పేర్కొన్నారు. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి.. ఆదాయం పెరుగుతుందన్నారు. తద్వారా సంక్షేమం సజావుగా సాగించవచ్చని వివరించారు. విలువలతో కూడిన విద్యను అందించేలా టీ-చర్లంతా పని చేయాలని ఆయన సూచించారు. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీ-చర్లు పాఠాలు చెప్పాలని తెలిపారు. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీ-చర్లు తీసుకోవాలని ఆదేశించారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీ-చర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తాను నిత్య విద్యార్థినని.. కొత్త విషయాలు నేర్చుకుంటానని సీఎం చంద్రబాబు తెలిపారు. అవి ప్రజలకు ఉపయోగపడతాయనుకుంటే వాటిని అమలు చేస్తానని స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపమని ఆరోపించారు. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని మండిపడ్డారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయని అన్నారు. నో అడ్మిషన్ బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చామని ధీమా వ్యక్తం చేశారు. ఇది మరింతగా పెరగాలని కోరుకుంటున్నట్లు- చెప్పారు. విద్యాశాఖ కఠినంగా ఉంటు-ందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్గా తీసుకున్నారని గుర్తు చేశారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయని, దీంతో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకెళ్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మెగా డీఎస్సీ విజేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలపై ప్రభుత్వం దాష్టీకం

**హైదరాబాద్,సెప్టెంబర్25( వెలుతురు):**



అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కశంగా వ్యవహరించడాన్ని ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు- అని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా...? గుర్తింపు లేదా..? అని ప్రశ్నించారు. ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా..? అని నిలదీశారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబరం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుందని అన్నారు.అంగన్‌వాడీ సేవలను గుర్తించిన కెసిఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీ-చర్లు అని పోస్టును ఉన్నతీకరించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీ-చర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేదని, కానీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీ-చర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీ-చర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారని చెప్పారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఇపిఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలకు అతీ లేదు, గతీ లేదని విమర్శించారు. మహాలక్ష్మి పేరిట సిఎం అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారని, రేవంత్‌రెడ్డి మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అరెస్టులు చేసిన అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు





హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25: భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించేందుకు, ఇప్పుడున్న మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కంపెనీ రవాణా సంబంధిత వ్యాపారాల నుంచి వైదొలగాలని నేపథ్యంలో మెట్రో ఫేజ్ 2 విస్తరణలో భాగస్వామిగా ఉండలేమని ఎల్ అండ్ టీ ప్రకటించడంతో మెట్రో ఫేజ్ 1 ను ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని రెండో దశ విస్తరణ కార్యక్రమాలు కొనసాగించాలని నిర్ణయించింది. మెట్రో రైలు విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఈ అంశంపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులు, ఎల్ అండ్ టీ గ్రూప్ సీఎండీ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ గారితో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. నగరంలో మెట్రో విస్తరణ కోసం ఈక్విటీ భాగస్వామిగా ఉండాలని ఎల్ అండ్ టీ కంపెనీని సమావేశంలో ముఖ్యమంత్రి గారు ఆహ్వానించగా, రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ పూర్తిగా వైదొలగినందున ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని కంపెనీ సీఎండీ గారు తెలియజేశారు. ఇదే క్రమంలో మెట్రో రైలు ఫేజ్ 1 లో ఎల్ అండ్ టీ వాటా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. వాస్తవానికి మెట్రో నెట్ వర్క్ పొడవులో 2014లో దేశంలో హైదరాబాద్ మెట్రో రెండో స్థానంలో ఉంది. ఎలాంటి విస్తరణ జరక్కపోవడంతో ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో 9 వ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్ 2 ఏ %ు% 2 బి కింద దాదాపు 163 కిలోమీటర్ల కొత్త మెట్రో లైన్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించింది. ఇప్పటికే ప్రైవేట్ భాగస్వామ్యంతో ఉన్న ఫేజ్-1 మెట్రోను, విస్తరణలో భాగంగా ప్రభుత్వ జాయింట్ వెంచర్ ఆధీనంలోకి వచ్చే ఫేజ్-2తో అనుసంధానించడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తింది. దీనికి 'డెఫినెటివ్ అగ్రిమెంట్' అవసరమని కేంద్రం స్పష్టం చేసింది. దాంతో ఫేజ్ -2 విస్తరణలో ఈక్విటీ భాగస్వామిగా ఉండాలని ప్రభుత్వం ఎల్ అండ్ టీ ముందు ప్రతిపాదించింది. అయితే, రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ వైదొలగిందని చెప్పడంతో మెట్రోను రాష్ట్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మెట్రో ఫేజ్ -1 ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి ఎల్ అండ్ టీ కంపెనీకి మెట్రో పై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. అలాగే, కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. 2,000 కోట్లు వన్ - టైమ్ చెల్లింపుగా అందించాలని ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి వస్తుంది. మెట్రో విస్తరణకు సంబంధించిన రాష్ట్ర ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్నాయి. ఇప్పటికే పలు దఫాలు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని పేర్కొంది. అందుకు వీలుగా ఒప్పందం (Definitive Agreement) కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టీ భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో ఈ చర్చలు జరిపారు. "మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టీ భాగస్వామిగా ఉంటే బాగుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యత ఇస్తుం" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఫేజ్ 1 మరియు ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కల్పితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఎల్ అండ్ టీ తో ఒప్పందం కుదిరితే విస్తరణ కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని ముఖ్యమంత్రి గారు అన్నారు. భాగస్వామిగా ఉండలేమని, 2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ.2100 కోట్లు బకాయి ఉందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు గుర్తు చేశారు. ఎల్ అండ్ టీ తో చర్చల మేరకు మెట్రో ఫేజ్ 1 ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు ఎన్వీఎస్ రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎంఏయూడీ సెక్రెటరీ ఇలంబర్తి, హైదరాబాద్ మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం సెక్రెటరీ మాణిక్యరాజ్ గారితో పాటు ఎల్ అండ్ టీ సీఎండీ సలహాదారు డీకే సేన్ గారు, ఎల్ అండ్ టీ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి గార్లు పాల్గొన్నారు.

## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ ఉదయం పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

వెలుతురు



# సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న “మా ఇంటి బంగారం” సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ “రక్త బ్రహ్మాండ్” లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# ఏ సర్టిఫికెట్ సినిమాకు

## పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి

## పలువురు నెటిజన్ల విమర్శలు

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు



సెన్సార్ బోర్డు ‘ఏ’ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలా అనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.






## వడ చెన్నై 2పై క్లారిటీ ఇచ్చిన ధనుష్

ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్. ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వడ చెన్నై ఫస్ట్ పార్టులో అండ్రియా, అమీర్, కిశోర్, సముద్రఖని, ఐశ్వర్య రాజేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్. కాగా మరి సీక్వెల్‌లో ఎవరెవరు సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారనేది ఆసక్తిగా నెలకొంది.

# ఓజీ షోలో విషాదం

## స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ‘ఓజీ’ సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు

మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌పోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

# జయం రవికి మరో షాక్

## ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు

తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భర్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ రుణం చెల్లించమని బ్యాంక్ యాజమాన్యం గతంలో పలుమార్లు జయం రవికి నోటీసులు పంపించింది. కానీ వాటికి జయం రవి స్పందించకపోవడంతో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ కింద ఈ ఇంటిని వేలం వేసి తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది.



# తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క











**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:** తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాలతో మహిళలు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, సంబరాల్లో భాగమైన మంత్రి సీతక్క ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిరు జల్లులు కురుస్తున్నా ఉత్సాహం తో. ఒక్కేసి పువ్వేసి, చందమామ అంటూ మహిళలతో కలిసి ఆనందంగా బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క మహిళల్లో ఉత్సాహం నింపారు. మంత్రి సీతక్క ముందుగా సచివాలయంలో మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం వెంగళరావు నగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో మహిళా సిబ్బందితో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఆ తర్వాత మాదాపూర్‌లోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో బతుకమ్మ ఆడి వారితో కలసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. మహిళా సంఘ సభ్యుల వ్యాపార అనుభవాలను తెలుసుకున్నారు. మహిళలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక. ఇది మన సంస్కృతి, సంప్రదాయాలకు మూలస్తంభం. మహిళలు ఒక్కటిగా కూడి బతుకమ్మ ఆడటం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుంది" అని పేర్కొన్నారు. మహిళా మణుల ఆర్థిక స్వలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ లో, ఇతర వ్యాపార రంగాల్లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సాధించిన విజయాలను అభినందించారు. ప్రతి ఏడాది 25 వేల కోట్లకు తగ్గకుండా బ్యాంకింగ్ లోన్లు ఇప్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఇందిరా మహిళా శక్తి వంటి వేదికల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని, సామాజిక గుర్తింపును కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క తో పాటు, మహిళా అభివృద్ధి సహకార కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

**- అంగన్‌వాడీ పట్ల కర్కశంగా ఉండటం కరెక్టు కాదు : హరీశ్‌రావు**



**హైదరాబాద్, సెప్టెంబర్25(వెలుతురు):** అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అందరినీ నట్టేట ముంచుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా? గుర్తింపు లేదా? ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా? ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుంది అని దుయ్యబట్టారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారు. వారి గౌరవాన్ని పెంచారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదు. మహాలక్ష్మి పేరిట మీరు అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారు. మీ మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరెస్టులు చేసిన అంగన్ వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

**- కాత్యాయినీగా దర్శనమిచ్చిన అమ్మవారు**




**విజయవాడ,సెప్టెంబర్25( వెలుతురు):** దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఒక రూపం కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది. మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతిరూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని చెప్పబడుతుంది. అందువల్ల ఈ అవతారం కాత్యాయినీ అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది.పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షససేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది. శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా



సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు..అడ్డంకుల తొలగింపును,వివాహయోగ ప్రాప్తిని, శారీరక-మానసిక ఆరోగ్యాన్ని,ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం.ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి. ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ అలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు- వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగాయి.

## మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు



**హైదరాబాద్, సెప్టెంబర్25( వెలుతురు):** మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com